TIMES OF VARTHA (17-07-24)GG_times of varha main (13-2).qxd 7/17/2024 7:24 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 17 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 360 | పేజీలు 08 | వెల : 6/-


## విచారణ కమిషన్ చైర్మన్‌ను మార్చండి సుప్రీం ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో విద్యుత్ ఒప్పందాలపై జరుగుతున్న విచారణ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి తప్పు కున్నారు. విచారణ కమిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కెసిఆర్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరుగుతున్న సమ యంలోనే ఆయన లేఖ రాశారు. భోజన విరామ సమయంలో న్యాయవాది ద్వారా కోర్టుకు తన లేఖ పంపారు. లేఖను న్యాయవాదులు, సుప్రీం కోర్టుకు అందించారు. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో మరొకరిని నియమించి, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే కమిషన్ విచారణ కొన సాగించవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. వచ్చే సోమవారంలోపు నూతన ఛైర్మన్‌ను నియమిస్తామని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. అంతకు ముందు కెసిఆర్ వేసిన పిటిషన్‌పై సుధీర్ఘవాదనలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితోనే జ్యుడీషియల్ విచారణ జరు పుతున్నారని కెసిఆర్ తరపు లాయర్ వాదనలు మొదలుపెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత అత్యవసర పరిస్థితుల్లో పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్ కొను గోలు చేయాల్సి వచ్చిందని సిజెఐ ధర్మాసనానికి చెప్పారు. ఎన్నికలకు ముందే ప్రస్తుత సిఎం ఆర్‌టిఐ ద్వారా అనేక సమాచారాలు సేకరించి పెట్టుకున్నారని వెల్లడించారు. వాటి ఆధారంగా ముందస్తు ఆలోచనతోనే కక్షసాధింపు ధోరణితో ఇప్పుడు కమిషన్ వేశారన్నారు. విచారణ జరుపుతున్న కమిషన్

మిగతా 8లో..

## రాజకీయ నేతగా రాహుల్‌లో పరివక్వత



**బోల్‌పూర్(ప.బెంగాల్):** కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ గత కొద్ది సంవత్సరాలలో గణనీయమైన పరిపక్వతతను సాధించారని నోబెల్ పురస్కార గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ అమర్త సేన అభిప్రాయపడ్డారు. అయితే ప్రస్తుత నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్‌డిఎ హయాంలో లోక్‌సభలో ప్రతిపక్షానికి ఎలా సారథ్యం వహించారన్నదే రాహుల్‌కు అసలైన పరీక్షని ఆయన తెలిపారు. రాహుల్ నిర్వహించిన భారత్ జోడో యాత్ర ఆయనను జాతీయ నాయకుడిగా మలచడమేకాక ఆయనలో రాజకీయ అవగాహనను పెంపొందించిందని సేన్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని బీర్భమ్ జిల్లా బోల్‌పూర్‌లోని తన పూర్వీకుల నివాసంలో అమర్తసేన్ పిటిఐ వార్తాసంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రాహుల్‌కు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కేంబ్రిడ్జిలోని ట్రినిటీ కాలేజీలో తాను ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కాలంలో విద్యార్థిగా రాహుల్ గడిపిన రోజులను గుర్తు చేసుకుంటూ తన జీవిత గమ్యం ఏమిటో అప్పట్లో రాహుల్‌కు స్పష్టత లేదని, రాజకీయాల పట్ల ఆసక్తి కూడా ఉండేది కాదని సేన్ తెలిపారు. రాజకీయాలలో ప్రవేశించిన తొలి నాళ్లలో యువ నాయకుడిగా రాహుల్ కొంత ఇబ్బందిని ఎదుర్కొని ఉండవచ్చని, అయితే కాలం గడిచేకొద్దీ తనను తాను తీర్చిదిద్దుకున్నాడని, ఇటీవల ఆయన చూపించిన పనితీరు అద్భుతమని సేన్ ప్రశంసించారు. వాస్తవానికి రాహుల్ పనితీరుకు తాను ముగ్ధుడినయ్యానని ఆయన తెలిపారు. ఒక వ్యక్తి తన వ్యక్తిత్వం ఆధారంగానే ఎన్నికల్లో పోరాడలేడని, దేశం ఏం కోరుకుంటుందో కూడా ఫలితాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశ తదుపరి ప్రధానిగా రాహుల్‌ను మీరు చూస్తున్నారా అన్న ప్రశ్నకు ఇటువంటి విషయాలను అంచనా వేయడం చాలా కష్టమని ఆయన అన్నారు. నేను ఢిల్లీలో విద్యార్థిగా ఉన్న కాలంలో మీ తోటి విద్యార్థులలో ప్రధానిగా ఎవరు అయ్యే అవకాశం లేదని ఎవరైనా అడిగితే మన్మోహన్ సింగ్ పేరు చెప్పేవాడిని. ఎందుకంటే ఆయనకు రాజకీయాల పట్ల ఏమాత్రం ఆసక్తి లేదు. అయితే ఆ తర్వాత ఆయనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఇటువంటి విషయాలను అంచనా వేయడం చాలా కష్టం అని సేన్ చెప్పారు. రాహుల్ నిర్వహించిన భారత్ జోడో యాత్ర ఆయనకే కాక భారత్‌కు కూడా ఎంతో మేలు చేసిందని సేన్ తెలిపారు. భారత్‌లోని అసమానతలు, మత వివక్ష వంటి సమస్యలపై రాహుల్ దృష్టి సారించం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో అసమానతలు, అల్పసంఖ్యాక వర్గాలైన ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మతాల పట్ల పెరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడగట్టుకుని రాహుల్ ఎలా పోరాడతారన్నదే కీలక అంశమని, ఈ విషయంలో రాహుల్ నిర్వహిస్తున్న పాత్ర సరైన దారిలోనే వెళుతోందని తాను భావిస్తున్నానని సేన్ తెలిపారు.

మిగతా 8లో..

## షరతులు ఎత్తేయాలి

- లేదంటే పోరాటం చేస్తం.. అసెంబ్లీని స్తంభింపజేస్తం
- రేషన్‌కార్డు, కుటుంబంలో ఒకరికే అనే షరతు అన్యాయమైనది..!
- పీఎం కిసాన్ అమలు చేస్తే సగం మంది రైతన్నలకు మొండిచెయ్యే
- ఆగస్టు 15లోగా ఆరు గ్యారెంటీలు, 13 హామీలు, రుణమాఫీ అమలు చేస్తే రాజీనామాకు సిద్ధం : హరీశ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రుణమాఫీకి ప్రభుత్వం విధించిన షరతులను ఉపసంహరించుకోవాలని, రుణం తీసుకున్న రైతులు అందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టీ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. షరతులు విరమించుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేస్తామని, అసెంబ్లీని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. రుణం తీసుకునేటప్పుడు లేని రేషన్‌కార్డు నిబంధన ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు. పట్టాదారు పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినట్టుగా రుణమాఫీ చేయాలని, అమలు చేసే దాకా అయ్యే వడ్డీని కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో చేతల పాలన పోయి షరతుల పాలన వచ్చిందని ఎద్దేవా చేశారు. పీఎం కిసాన్ నిబంధనలు అమలు చేస్తే సగం మంది రైతులు రుణమాఫీకి దూరం అవుతారని ఆందోళన వ్యక్తంచేశారు. రుణమాఫీపై ప్రభుత్వ నిబంధనలు చూస్తే, రైతుల వలపోతల కంటే వడపోతలపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్టుగా ఉన్నదని మండిపడ్డారు. ఎన్నికల ముందు కుటుంబానికి ఒకరికే, రేషన్‌కార్డు ఉన్నవారికే రుణమాఫీ అని చెప్పి ఉంటే రైతులే తీర్పు చెప్పేవారని పేర్కొన్నారు. రుణమాఫీ చేయడానికి రైతా? కాదా? భూమి ఉన్నదా? లేదా? అనేది మాత్రమే చూడాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ మార్గదర్శకాలు బంగారంపై అప్పులు ఇచ్చే వాటి కంటే దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ప్రాతిపదికన రుణమాఫీ సరికాదని అభ్యంతరం వ్యక్తంచేశారు.

మిగతా 8లో..

## రేపే లక్ష మాఫీ!

- తొలి విడతగా రూ.లక్ష వరకు రుణాలకు వర్తింపు..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతు ఖాతాలో
- కుటుంబాన్ని గుర్తించడానికే రేషన్‌కార్డు
- అర్హులకు 'ఆరోగ్యశ్రీ'.. ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్
- ప్రభుత్వానికి కళ్లు చెవులు కలెక్టర్లే: సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పంట రుణాల మాఫీపై రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి మరో శుభవార్త చెప్పారు. ఊహించిన దానికన్నా ముందే ఈ నెల 18 నుంచే అమలు చేస్తామని ప్రకటించారు. రూ.లక్ష లోపు ఉన్న రుణాల సొమ్మును ఆ రోజు సాయంత్రం కల్లా రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. భూమి పట్టాదారు పాస్ పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల మాఫీ వర్తిస్తుందని చెప్పారు. కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 90 లక్షల కార్డులుండగా.. రుణాలు ఉన్న రైతు ఖాతాల సంఖ్య 70 లక్షలు మాత్రమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేని 6.36 లక్షల మందికీ రుణాలు ఉన్నాయని, వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం

మిగతా 8లో..

## ఓడిపోయినోళ్లను అసెంబ్లీలోకి రానిస్తరా?

- మరి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎలా అనుమతిస్తారు?
- ఎమ్మెల్యేల హక్కులను కాపాడాలి
- ప్రొటోకాల్ లేదు..పైగా కేసులు
- స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట అధికారులు ప్రొటోకాల్ పాటించటం లేదని, శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఏ హోదాలో ఆహ్వానిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, పద్మారావు, సునీతాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీలో స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. తమ నియోజకవర్గాల్లో అధికారులు యథేచ్ఛగా ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, కల్యాణలక్ష్మి, బోనాల చెక్కులను ఎలాంటి హోదా లేనివాళ్లతో పంపిణీ చేస్తున్నారని, తమకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెల్లడించారు. ఇలా అయితే ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను అసెంబ్లీ సమావేశాలకు అనుమతించాలని స్పీకర్‌కు సూచించారు. లేకుంటే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల కు ప్రొటోకాల్ పాటించేలా స్పష్టమైన ఆదేశా లు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పద్మారావు, సునీతాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, మాణిక్‌రావు తదితరులు విడివిడిగా స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అడిగితే ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాడి కౌశిక్‌రెడ్డిపై కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్‌ను కలిసిన అనంతరం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద మాజీ మంత్రి పద్మారావు మాట్లాడుతూ.. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులకు అధికారిక ఆహ్వానాలు,ప్రభుత్వ కార్యక్రమా ల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాగే ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరిగితే కోర్టులను ఆశ్రయిస్తామని ప్రకటించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులకే ప్రభుత్వ అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. గెలిచిన ఎమ్మెల్యేల హకులను కాపాడాలని తాము స్పీకర్‌ను కోరామని వెల్లడించారు. సర్దుకుపోవాలని ఎమ్మెల్యేకే దేవాదాయ అధికారులు, పోలీసులు చెప్పే పరిస్థితి తన నియోజకవర్గంలో వచ్చిందని.. ఇదేనా ప్రజాపాలన అంటే? అని ప్రశ్నించారు. అలా అయితే, సీఎం రేవంత్‌రెడ్డిపై ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థిని తనపకన కూర్చోబెట్టుకోవాలన్నారు. అవసరమైతే చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేలను కాదని కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇష్టానుసారంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.

మిగతా 8లో..

## జులై 21న అఖిల పక్ష సమావేశం



**న్యూఢిల్లీ:** ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని ఒకరోజు ముందు జులై 21న(సోమవారం) అఖిల పక్ష సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని పక్షాల సభా నాయకులు ఈ సమావేశానికి హాజరు కావాలని ప్రభుత్వం అహ్వానించినట్లు వర్గాలు మంళవారం తెలిపాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన రాహుల్ గాంధీ ఈ అఖిల పక్ష సమావేశానికి హాజరైన పక్షంలో పార్లమెంట్ సమావేశాలకు ముందు జరిగే సాంప్రదాయక సమావేశంలో పాల్గొనడం ఇదే మొదటిసారి అవుతుంది. కాగా..జులై 21వ తేదీని తమ పార్టీ అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నందున అఖిల పక్ష సమావేశానికి తాము హారుకాలేమని టిఎంసి తెలియచేసినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. 1993లో పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో ఉన్న కాలంలో జులై 21న కోల్‌కతాలోని రాష్ట్ర సచివాలయానికి ఊరేగింపుగా వెళుతున్న కాంగ్రెస్ మద్దతుదారులపై పోలీసులు జరిపిన కాల్పులలో 13 మంది మరణించారు. మరణించిన 13 మంది కాంగ్రెస్ మద్దతుదారులకు నివాళిగా జులై 21న సంస్మరణ

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-07-2024


## అమ్మ మాట- అంగన్వాడి బాట...

### అంగన్వాడి టీచర్ స్వర్ణ లత ఆద్వర్యంలో



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులోని 10 వ సెంటర్లో 'అమ్మ మాట అంగన్వాడీ బాట' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ స్వర్ణలత మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దీనికి ముందు సెంటర్ పరిదిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నవాత్ స్వర్ణలత, హెల్పర్ వీరలక్ష్మి మరియు స్థానిక 4 వార్డ్ మహిళలు, పాల్గొన్నారు.

## సీతంపేటలో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలో సీతంపేట గ్రామపంచాయతీలో వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలుగా వైద్య శిబిరాన్ని మండల వైద్య అధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ శిబిరంలో గ్రామంలోని 54 మందికి చిరు వ్యాధులకు చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగినది. అదే విధంగా చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి మంగళ శుక్రవారాల్లో ఫ్రైడే ఫ్రైడే విధిగా నిర్వహించుకోవాలని చెప్పనైనది .ఈ కార్యక్రమంలో పిడిఎంఓ అనిల్ ,హెల్త్ సూపర్వైజర్ కృష్ణారావు, పందరి ,ఏఎన్ఎం లలిత కుమారి ఆశాలు రేణుక, కుమారి పాల్గొన్నారు.

## బాన్సువాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సెక్టార్ పరిధిలో ఘనంగా అమ్మ మాటు అంగన్వాడి బాట మహోత్సవ వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ ప్రాజెక్టు లోని సెక్టార్ పరిధిలో గల అంగన్వాడి సెంటర్స్ లోఅమ్మమాటు–అంగన్వాడ బాట. మహోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాత బాన్సువాడ పరిధిలోగల అంగన్వాడి సెంటర్స్ లో ర్యాలీ చేపట్టి ,గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రంలో పిల్లల నమోదును పెంచి వారికి ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ కళావతి విచ్చేసి పూర్వ ప్రాథమిక విద్య, బాల్యారంభ దశ ప్రాముఖ్యత తో పాటు ఇతర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మహాదేవి, బాలమని,స్వరూప,అరుణ,ఇమ్రణ,ఇంద్రాణి, సరస్వతి,పాల్గొనడం జరిగింది.

## ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజును మర్యాద పూర్వకముగా కలిసిన తృష్ణ ప్రతినిధులు




టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

నూతనంగా ఎన్నికైన ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల, బాలరాజు ని వారి స్వగృహంలో మంగళవారం బాన్సువాడ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం మర్యాద పూర్వకముగా కలువడం జరిగింది. అనంతరం శాలువా, జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి బాన్సువాడ నియోజకవర్గం సేవలు అందించే విధంగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తృష్మ అధ్యక్షుడు పాశం రాజిరెడ్డి, కార్యదర్శి షేక్ లడ్డు ,కోశాదికారి యాదగిరి ,సహ కార్యదర్శి శ్యామ్ గౌడ్ ,సలహా దారులు దాసరి మహిందర్, పంతులు నరేష్ ,తదితరులు, పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా రవిసింగ్...

### కార్మికుడు డ్రైవర్ రుస్తుం కు రావలసిన రెండు నెలల వేతనం 40 వేలు ఇప్పించిన....

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ ఇండస్ట్రీ ఏరియా"నోవోకో కార్పొరేషన్ లిమిటెడ్ రెడీ మిక్స్"డ్రైవర్ గా రుస్తం అన్సరి, డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది.కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది...రెడీమిక్స్ కాంటాక్ట్ శివారెడ్డి డ్రైవర్ కి మే, జూన్ రెండు నెలల,వేతనం 40వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా,ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు,అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో,తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు,ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన,నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ కాంటాక్ట్ శివారెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి మే,జూన్ రెండు నెలల వేతనం 40 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది.డ్రైవర్ రుస్తం ఆన్సరీ,మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్‌కి నా తరపున,మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలి

### సీనియర్ చెకింగ్ ఇన్స్పెక్టర్ రమేష్ కీ వినతిపత్రం....

### మీ - సేవలో ఎన్ని సార్లు రేషన్ కార్డు ల కు నమోదు చేసినా ఎలాంటి ఉపయోగం లేదు...

### సీపీఎం పార్టీ జిల్లా సభ్యులు ఐలాపురం రాజశేఖర్...



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ ఫిరోజేగుడా లోని సివిల్ సప్లయ్ (ఏఎస్ఓ) సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో,సీనియర్ చెకింగ్ ఇన్స్పెక్టర్ రమేష్ కీ,వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా కమిటీ ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులు ఇస్తాం అని ప్రచారం తప్ప చేసింది ఏమి లేదు, ఇప్పటి కైనా కొత్త రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలని అన్నారు.ప్రతీ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులు లింక్ చేసారు కానీ రాష్ట్రంలో 11సం.లుగా రేషన్ కార్డులు లేక కొత్తగా వివాహాలు చేసుకున్నా, వారికి పిల్లల పేర్లు చేర్చడం లో కూడా అథారిటీస్ రాలేదు అని ఏఎస్ఓలు చెపుతున్నారు.మీ సేవలో ఎన్ని సార్లు రేషన్ కార్డులు నమోదు చేసినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోతున్నాయి అని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పి.శంకర్,సతీష్,భాగ్యలక్ష్మి, భారతి,ఉమా రాణి పాల్గొన్నారు..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఎర్రగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక




చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

ఇంటి పరిసరాల పరిశుభ్రత తోనే ఎలాంటి సీజనల్ వ్యాధులు దరి చేరవని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక గ్రామస్తులకు సూచించారు. మంగళవారం మద్దుకూరు ఉపకేంద్రం పరిధిలోని రామక్కబంజర గ్రామంలో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు గ్రామంలో ఉన్న 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో జ్వరంతో ఉన్న ముగ్గురిని వారిని గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. వారికి కావాల్సిన మందులను అందజేశారు అనంతరం గ్రామంలో కలియతిరిగి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు డ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతివారం మీ ఇండ్లలో ఉన్న పాత నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల దోమల వృద్ధి తగ్గుతుందన్నారు. దీంతో వ్యాధులు కూడా దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ కృష్ణయ్య, ఎమ్.ఎల్.హెచ్.పి కుమారి హారిక, ఎమ్.ఎల్.హెచ్.ఓ సీనియర్ సిస్టం తేజావత్ సుశీల, రాందాసు, ఆశాలు వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాన్ని పగడిబందీగా నిర్వహించాలని చంద్రుగొండ మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా సూచించారు. మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ గ్రామపంచాయతీ అయ్యన్నపాలెం గ్రామంలో మండల వైద్యాధికారులు డోర్ టు డోర్ తిరిగి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న నిలువ నీటిని తొలగించారు. గ్రామంలో కొంతమంది నిర్లక్ష్యంగా నీటిని నింపి వదిలేయడంతో ఎక్కడిక్కడ లార్వా పేరుకుపోవడం నీళ్లలో దోమల గుడ్లను గుర్తించడం జరిగిందన్నారు. దీనివల్ల దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా గ్రామస్తులు సీజన్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మురుగునీరు లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే ప్రతి మంగళవారం, శుక్రవారం మీ ఇండల్లో ఉన్న పాత నీటిని తొలగించి కొత్తనీటిని నింపుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల వ్యాధులు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ పద్మ, సుమతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎంలు పుల్లమ్మ, రాధ, ఆశా రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల పట్ల ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యాన్ని వీడాలి



### వెంటనే సమస్యలు పరిష్కరించాలనీ రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యాన్ని విడాలని సిపిఎం పార్టీ కార్యదర్శి, లిఫ్ట్ ఇరిగేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏ.రమేష్ బాబు డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రధానమైన లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ ల వద్ద పనిచేసే కార్మికులకు గత ఐదు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇరిగేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అంకిత్ కు వినతి పత్రాలు అందజేశారు.ఈ ధర్నా శిబిరంలో సిపిఎం పార్టీ కార్యదర్శి, లిఫ్ట్ ఇరిగేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏ.రమేష్ బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాలకు పైగా గుత్ప, అలీ సాగర్ పరిధిలోని పంప్ హౌస్‌ల వద్ద పనిచేసే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, పంప్ హౌస్లలో విష సర్పాలు, తేళ్లు క్రిమి కీటకాలతో రోజు దినదిన గండంగా పనిచేస్తున్నారని చెప్పారు. ఇటీవల ఒక పంప్ హౌస్ వద్ద 9 పాములు బయటకు రావటంతో వాటిని చంపి కార్మికులు ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు. తాజాగా ఇటీవల పాములు, తేళ్లు విషసర్పాలతో కార్మికులు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, అటువంటి కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా సంవత్సరం నుంచి పీఎఫ్ డబ్బులను జమ చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంటే చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు. కార్మికులకు తమకు సంబంధం లేదన్నట్టుగా అధికారులు మాట్లాడటం సరైనది కాదని వారు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని బకాయి వేతనాలను పీఎఫ్ డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌తో పంప్ హౌస్‌ల నిర్వహణ కాలపరిమితి ముగిసిన ప్పటికీ రెండుసార్లు దాన్ని పొడిగించడంతో కార్మికులకు వేతనాలు పెంచకుండా కార్మికులతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు జరపకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నప్పటికీ తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు గణేష్, మహిపాల్, కార్తీక్, సీతారాం నాయక్, బుచ్చన్న, అజయ్, నరేష్, రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-07-24)GG_times of varha main (13-2).qxd 7/17/2024 7:24 AM Page 3



# ముదిరాజ్ లను బిసి-ఏలో చేర్చాలని డిమాండ్ చేస్తూ దర్నా...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తమను బిసిఏలో చేర్చడంతో పాటు చేపల చెరువులపై ముదిరాజ్ లకు హక్కులు కల్పించాలని ముదిరాజ్ సంఘం మండల అద్యక్షులు సున్నపు ఒడ్డెన్న కోరారు. ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ముదిరాజ్ లు దర్నా నిర్వహించారు. ముదిరాజ్ లను బిసిఏలో చేర్చాలని డిమాండ్ చేస్తూ దర్నా నిర్వహించి తహసీల్దార్ దన్వాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అద్యక్షులు సున్నపు ఒడ్డెన్న మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తమను బిసిఏలో చేర్చడంతో పాటు చేపల చెరువులపై ముదిరాజ్ లకు హక్కులు కల్పించాలని,ముదిరాజ్ ల అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాలని, డిమాండ్ చేశారు. ముదిరాజుల అభివృద్ధి కోసం కోఆపరేటివ్ సోసైటీ లిమిటెడ్ ను. దానికి తమ సంఖ్య పరంగా అలోచించి ప్రతి సంవత్సరానికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ జీవో ప్రకారం తెనుగు,ముత్తరాశి,ముదిరాజ్,బెస్త,గంగపుత్ర, గూండ్ల కులాలకు





మాత్రమే హక్కులు ఉండే విధముగా చట్టపరమై ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75శాతం సబ్సిడితో సంక్షేమ పథకాలు చేపట్టాలని "తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు"ను ఏర్పాటు చేసి తగిన నిధులుకేటాయించాలన్నారు.దానికి ఒక ముదిరాజ్ ను మాత్రమే చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు. అభయహస్తంలో పేర్కొన్నపై నాలుగు హామీలతో పాటు తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలిని నియమించాలని కోరారు. 50సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు, గౌడ కులస్తులకు ఇచ్చినట్లుగానే ముదిరాజ్ మత్స్యకారులకు కూడా ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని, విద్యలో వెనుకబడి ఉన్న ముదిరాజుల కోసం ప్రభుత్వము ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100శాతం మత్స్యకారులకు చేరే విధముగా పంపిణీ చేపట్టాలి. లేదా దానికి సమానమైన నగదును సొసైటీలకు అందచేయాలని,రాజకీయ రంగములో ముదిరాజ్ ప్రాతిథ్యము పెంచడానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, తెలంగాణ శాసన మండలిలో 3స్థానాలు, రాజ్య సభలో ఒక స్థానంతో పాటు దాదాపు 10శాతం కార్పొరేషన్లలో ముదిరాజ్లోను చైర్మన్లుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి యాసాడ రాజుకుమార్, జిల్లా యూత్ సెక్రటరీ జనార్దన్,అధ్యక్షులు మనోజ్,నెల్లిరాజు, అశోక్, సాయిలు, ఆంజనేయులు, కుంట శ్రీనివాస్, రాజు, సాయన్న, భరత్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ మేడం ను మర్యాద పూర్వకంగా కల్సిన సామజిక కార్యకర్త...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ మండలం లోని కొయ్యగుట్ట బాలిక గురుకుల పాఠశాల కళాశాల కు కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ లక్ష్మి బాయి మేడం ని మంగళవారం సామజిక ఆశయ సాధన సేవా సంగం వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారాం, సంస్థ ప్రధాన కార్యదర్శి బేగరి డాక్టర్ సాయిలు, సంస్థ వ్యవస్థాపక సభ్యులు మన్నె చిన్న సాయిలు,మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం అభినందన లు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆశయ సాధన సేవా సంఘం ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు..

## "తెలుగు దివ్వెలు - గుండారం గువ్వలు" పుస్తకావిష్కరణ


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్





నిజామాబాద్ రూరల్ పరిధిలోని గుండారం ప్రభుత్వ పాఠశాల వేదిక మీద డాక్టర్ కాసర్ల నరేశ్ రావు సంపాద కత్వంలో వెలు వడిన "తెలుగు దివ్వెలు- గుండారం గువ్వలు" పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో తొమ్మిదేళ్ళలో గుండారం విద్యార్థులు సాధించిన తెలుగు విజయగాథలన్నీ పొందుపరిచినారు. ఇది భావితరాలకు ఉపయోగపడే తెలుగు స్ఫూర్తి దీపిక అని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా కాసర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సభలో మాజీ సర్పంచు లక్ష్మణ్ రావు, యంపిటిసి గంగాధర్, పిఏయస్ చైర్మన్ శ్రీధర్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు పోతన్న, సాయికుమార్ పాల్గొన్నారు. ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావును పూర్వ విద్యార్థులు అభిమానంగా సత్కరించారు. ఈ సభకు ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు అహల్య, శ్రీపాద్, ఆరోగ్యరాజ్, డాక్టర్ దస్తగిరి, ప్రణీత, వినోద్, ఫిజికల్ డైరెక్టర్లు డి. కవిత, అనిత, విద్యార్థులు ఈ సభలో పాల్గొన్నారు.


## గుండారం పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల ఉద్యోగోన్నతుల పై, బదిలీ పై వెళ్ళిన ముగ్గురు ఉపాధ్యాయులకు గుండారం ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించి వీడ్కోలు సభ నిర్వహించారు.ఇందులో భాగంగా తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు మార్గదర్శనంలో గుండారం బడి పిల్లలు జాతీయ, అంతర్జాతీయ బాలకవులుగా ఎదిగిన సంగతులను గుర్తుచేస్తూ అతిథులు కాసర్ల సేవలను కీర్తించారు.అదేవిధంగా గత 12 సంవత్సరాల పాటు ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తించి విద్యార్థులను క్రీడల్లో ఉత్తేజ పరుస్తూ రాణింప చేసే విధంగా కర్తవ్య బాధ్యతలు నిర్వర్తించి పదోన్నతి పై వెళ్ళిన డి. కవితను,బదిలీ పై వెళ్ళిన నాందేవ్ సేవలనూ కొనియాడారు.ఈ సభకు ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు అహల్య, శ్రీపాద్, ఆరోగ్యరాజ్, డాక్టర్ దస్తగిరి, ప్రణీత, వినోద్, ఫిజికల్ డైరెక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## కోటగల్లి ప్రభుత్వ బాలికల పాఠశాల మధ్యాహ్న భోజనం ఏజెన్సీని రద్దు చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లి బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య అధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ విద్య శాఖలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ కోట గల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన భోజనం పెట్టకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున మద్యనం భోజనం ఏజెన్సీని రద్దు చేయాలని ఆమె కోరారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకొని వెంటనే ఏజెన్సీనీ రద్దు చేయాల్సిందిగా కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు వంశి పాల్గొన్నారు.

# న్యాయవాదులకు హెల్త్ కార్డుల అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులకు హెల్త్ కార్డులను బార్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్, అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యురాలు పరిపూర్ణ రెడ్డితో కలిసి అందజేశారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ నిర్వహించిన కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొన్పల్ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ ప్రతి న్యాయవాదికి ఆరోగ్యపరంగా ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులను అందజేయడం జరుగుతున్నదని తెలిపారు.ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఆరోగ్య కార్డులు చాలా ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి సంవత్సరం కార్డులను రెన్యూవల్ చేసి ఇవ్వడం జరుగుతుందని,న్యాయవాదులకు ఆర్థిక ధీమాను కలిగిస్తాయని జగన్ పేర్కొన్నారు.అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర సభ్యురాలు పరిపూర్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు.ఒకవేళ అనారోగ్యానికి గురైన వారికి రెండు లక్షల రూపాయల వరకు ఉచిత భీమా సౌకర్యం కల్పించడం హెల్త్ కార్డుల పంపిణీలో ఉన్న ముఖ్యమైన ప్రయోజనమని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్,ఎ.దీపక్,అయ్యూబ్, చెలిమెల రాజేశ్వర్, కుమార్ దాస్, సాయిరెడ్డి, మధుసుదన్ రావు, కుంట శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎల్ శాస్త్రి, కవిత గంగోనే, ఇందుమతి, రజిత, అంజలి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో జిల్లా రెటజ్లర్ల సత్తా

### ఇద్దరికీ గోల్డ్, ముగ్గురికి సిల్వర్, ఇద్దరికీ బ్రాంజ్ మెడల్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల రెజ్లర్లు సత్తాను చాటారు. తెలంగాణ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాదులోని యూసుఫ్ గూడాలో అండర్ 23 మెన్ అండ్ ఉమెన్ స్టేట్ లెవెల్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉమెన్ విభాగంలో నిజామాబాద్ జిల్లాలోని మంచిప్ప గ్రామానికి చెందిన ఎస్కే నేహా 76 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరిలో తలపడి గోల్డ్ మెడల్ సాధించగా 55 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరీలో భీంగల్ గ్రామానికి చెందిన సిజరా సైతం గోల్డ్ మెడల్ సాధించింది. వీరితోపాటు 50 కేజీల కేటగిరీలో శివాని సిల్వర్ మెడల్, 65 కేజీల కేటగిరిలో సోఫియాన్ బ్రాంజ్ మెడల్, మెన్ విభాగంలో 57 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరిలో కామారెడ్డికి చెందిన శ్రీకాంత్ సిల్వర్ మెడల్, 61 కేజీల కేటగిరీలో అమర్ సింగ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా రెజ్లర్ల బృందానికి జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐ. దేవేందర్ కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించారు. రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి మెడల్స్ సాధించిన విజేతలను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భక్తవత్సలం, ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్, శ్రీధర్ రావు తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# పాత బాలు నోరు జాగ్రత్త పోచారంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు



### పోచారం రాజకీయ అనుభవంత వయసు లేని వ్యక్తి

### ఆరోపణలు చేయడం సిగ్గుచేటు...

### మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎంపీటీసీ దేవి కృష్ణ ప్రసాద్....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

పాత బాలు నోరు జాగ్రత్త మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎంపీటీసీ దేవి కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు పాత బాలు, ఎలమంచిలి శ్రీనివాస్ రావు అనవసరంగా ఎమ్మెల్యే పోచారంపై కాసుల బాలరాజు పై విమర్శలు చేస్తే మీకు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మా స్పీకర్ సార్ గురించి కాసుల బాలరాజ్ అన్న గురించి చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన పాత బాలు ఎలా మంచిలి శ్రీనివాస్ రావు కాంగ్రెస్ కార్యకర్త సమావేశం పెట్టారు మరి రవీందర్ సార్ మీకు గుర్తుకురాలిడే అని చెప్పారు పాత బాలు అంటున్నా డు సంబంధించిన 15 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ మోస్తున్న కాసుల బాలరాజు కి ఎమ్మెల్యే టికెట్ వద్దు అన్నారు. పార్టీ అధిష్టానం రవీందర్ రెడ్డి కి ఇచ్చింది. కార్యకర్తగా మీరందరూ పార్టీ అధిష్టానం పనిచేశారు. సంతోషం కానీ అదే అధిష్టానం బాలరాజు కి రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ డిక్కరిస్తూ చేయాలని చెప్పారు అది గుర్తుంచుకో మరి మీరు తెలుసా? పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రావడం మూలాన కాంగ్రెస్ పార్టీలో బలోపేతం అయింది తప్ప ఎలాంటి నష్టం జరగలేదని ఆయన పేర్కొన్నారు. మీకు అలవాటు ఉంది ఎవరు బయటకు వస్తే వాళ్లకు స్థానికులే కావాలి నీతో పాటు శ్రీనివాస్ రావు నిధుల గురించి మాట్లాడిన వరంగల్ జిల్లా ములుగులో కృష్ణానది నిజాంబాద్ జిల్లాలోని గోదావరి ఉపనది అయిన మంజీరా నది నదిలో ఇసుక మాఫియా వ్యాపారం చేసింది ముందుగా ఎవరో గుర్తు చేసుకోవాలి. నేను డిగ్రీ చేసినప్పుడు ఇంటర్ చేసినప్పుడు నువ్వు పుట్టినఓ లేవో తెలువదు పాత బాలు ఖబర్దార్ జాగ్రత్త ఇంకొకసారి పోచారం కుటుంబం గురించి కాసుల బాలరాజ్ కుటుంబం గురించి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలతో తరిమికొడతామని హెచ్చరించారు. దొంగ విత్తనాలు అమ్మింది పాత బాలు కాదా దీనికి స్వయంగా అంబేద్కర్ నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నా అని తెలిపారు. పాత బాలు మర్చిపోయావా అలాగే మీ పెద్దనాన్న ఆస్తి విషయంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహాయంతో ఇదే దేవి కృష్ణ ప్రసాద్ వచ్చి నీకు సహకారం చేయలేదా అలాంటి అన్ని చేసుకున్న తర్వాత పోచారం కుటుంబం పై విమర్శలు చేస్తే ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు . ఇదే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన కాసుల బాలరాజ్ రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బీఫామ్ పై పోటీ చేసిన కాసుల బాలరాజును 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వస్తూ కార్యకర్తలను బుజస్కందాలపై వేసుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన కృషి కాసుల బాలరాజుకు రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్గా బాధ్యతలు అధిష్టానం ఇస్తే తొలగించాలని వ్యతిరేకించి ధర్నాలు చేసిన రవీందర్ రెడ్డి ఎప్పుడు బాన్సువాడకు వచ్చాడు ,ఎప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు , గుర్తు చేసుకోవాలని ఆయన గుర్తు చేశారు. ఏనుగు రవీందర్ రెడ్డి ఎప్పుడు కూడా పోచారానికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. కాంగ్రెస్ పార్టీలోకి రావద్దని ఏనాడు అనలేదు. అలాంటి రవీందర్ రెడ్డిని తప్పుదోవ పట్టిస్తూ, తప్పుడు సమాచారం అందిస్తూ ఆయన నష్టానికి మీరు ప్రోత్సహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో కూడా పోచారం భాస్కర్ రెడ్డికి, పోచారం శ్రీనివాస్ రెడ్డికి ,తప్పుడు సలహాలు ఇస్తూ టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను నాయకులను దూరం చేసే విధంగా చేసిన ఘనత పాత బాలుకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అలాంటి చర్యలు మానుకొని పోచారం కుటుంబం పై కాని, కాసుల బాలరాజ్కుటుంబంపైకానీ ,కాంగ్రెస్ కార్యకర్తలపై ఎలాంటి ఆరోపణలు చేసిన ఊరుకునేది లేదని, త్వరలో కార్యకర్తలే బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశాయిపేట కే .రత్నాకర్, సంగమేశ్వర్ కాలనీ యూత్ అధ్యక్షుడు షేక్ మౌలా, ఆటో యూనియన్ నాయకులు చింతల దత్తు గుప్తా, బిఆర్ఎస్ నాయకులు గంగారపు కిరణ్ కుమార్, మాజీవాడు సభ్యులు జహీరుద్దీన్, రైస్, పద్మావతి, సంఘమిత్ర , తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-07-24)GG_times of varha main (13-2).qxd 7/17/2024 7:24 AM Page 4



## కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ గా ఆకారం రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన ఆకారం రమేష్ ని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తూ, పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు రమేష్ కు మంగళవారం చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాల నుండి ఎన్ఎస్యూఐ పట్టణ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయిలో చురుగ్గా పని చేసి, పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ఎల్లపుడు కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారం, స్థానిక ఎమ్మెల్యే,ఎంపి ల సహకారంతో దళితుల ఉన్నతికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ కు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# త్యాగనిరతికీ ప్రతీక మొహర్రం పండుగ



### నేడు 10వ మొహర్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగ అయిన మొహర్రం వాస్తవానికి ఇస్లాం నెల.ఈ నెలలో పదవ రోజుకు ఎంతో ప్రాముఖ్యత కలదు.ఈ రోజు మహమ్మద్ ప్రవక్త మనవడైన హజరత్ ఇమామ్ హుస్సేన్ ఇస్లాం మత సంరక్షణ కొరకు శత్రువుల చేతిలో వీర మరణం పొందిన రోజు. హిందూ,ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కలిసి మెలసి జరుపుకునే పండుగలలో మొహర్రం ఒకటి. హిందూ, ముస్లింలు భేషజాలు లేకుండా అందరూ కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఇమామ్ హస్సేన్, ఇమామ్ హుస్సేన్ లను కొలుస్తూ మొహర్రం జరుపుకోవడం విశేషం.పది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ సందర్భంగా ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు, మహమ్మద్ ప్రవక్త ప్రబోధాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో మొహర్రం ను నిర్వహించుకుంటారు.



నగరాలు, పట్టణాలు,గ్రామాల్లో చిన్న,పెద్ద అని తేడా లేకుండా పెద్ద ఎత్తున హసేన్,హుస్సేన్ లకు గుర్తుగా ప్రతిమలను (పంజా) నిలిపి షర్బత్,మలిదాలతో వారిని కొలిచి, వారి ప్రతిమలను అందంగా ముస్తాబు చేసి, వాడవాడలో ఊరేగిస్తూ,సంతాపం వ్యక్తం చేయడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం మొహర్రం పర్వదిన నేపథ్యంలో ప్రత్యేక కథనం.... వాస్తవంగా మొహర్రం అనేది పండుగ పేరు కాదు, ఇస్లాం క్యాలెండర్ తొలి మాసాన్ని మొహర్రం నెలగా పిలుస్తారు. మొహర్రం నెల పదవ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందని ముస్లిం మత గురువులు చెబుతుంటారు. మొహర్రం నెల 10వ రోజు మహమ్మద్ ప్రవక్త కుమార్తె, అల్లుడు బీబీ ఫాతిమా- హజ్రత్ మౌలాలీల కుమారుడు మహమ్మద్ హుస్సేన్ శత్రువుల చేతిలో వీరమరణం పొందాడని, ఆయన త్యాగానికి ప్రతికగా ఇస్లాం క్యాలెండర్ లోని మొదటి నెల మొదటి పది రోజులను సంతాప దినాలుగా నిర్వహించడం జరుగుతుంది ఇస్లాం మత పెద్దల కథనం. దీని ప్రకారం ఇరాక్ లోని కర్బలా అను ప్రాంతంలో మహమ్మద్ ప్రవక్త మనవడైన ఇమామ్ హుస్సేన్ కు యాజీద్ తెగతో జరిగిన యుద్ధంలో దొంగ దెబ్బతో ఆయన ప్రాణాలను బలి కొంటారు. ఆయనతో పాటు సుమారు 72 మంది మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు అమరులవుతారు. ఇస్లాం మత ఉనికికి భంగం వాటిల్లకుండా పోరాడుతున్న ఇమామ్ హుస్సేన్ ను మోసంతో, దొంగ దెబ్బ తీసి హతమార్చడాని జీర్ణించుకోలేని ప్రజలు తమ గుండెలపై చేతులతో బాదుకుంటూ, బిగ్గరగా ఏడుస్తూ, నిప్పుల పై నడిచి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అప్పటినుండి ప్రారంభమైన సంప్రదాయం ఇప్పటివరకు అలానే కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా మరోవైపు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులైన వారి మృతికి సంతాపంగా అరబ్ వాసులు మొహర్రం నెల 9,10 రోజుల్లో ఆసుర ఉపవాస దీక్షను పాటిస్తారు.ఈ సాంప్రదాయం సైతం నేటికీ కొనసాగుతుంది.మొహర్రం నెలలోని ఈఉపవాస దీక్షను పాటించడం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ సంతాప దినాలలో ముస్లింలు తమ ఇళ్లల్లో ఇలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరు. ఇస్లాం మత సంరక్షించేందుకు, వ్యాప్తి చేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ మరణానికి సంతాపం తెలుపుతూ, హిందూ, ముస్లింలు పవిత్ర మొహర్రం పండుగ నిర్వహిస్తారు. ముస్లింలతో పాటు హిందువులు సైతం అధిక సంఖ్యలో మొహర్రం వేడుకలు నిర్వహించుకుంటారు.

## ఉద్యోగాల అర్హత పరిక్షలకు కొంత గడువు ఇవ్వాలి


### - చంద్రుగొండ నిరుద్యోగ యువత డిమాండ్



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

ఉద్యోగాల అర్హత పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం కొంత గడువు పెంచాలని చంద్రుగొండ నిరు ద్యోగ యువత డిమాండ్ చేస్తుంది. మంగళ వారం మండల కేంద్రములో నిరు ద్యోగులు ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మిరియాల మోహన్ రావు, మీడియా తో మాట్లా డుతూ. వరుసగా పరిక్షలు నిర్వహించడం వల్ల సిలబస్, డీఎస్సీ, గ్రూప్ 2,3 వేరుగ ఎగ్జామ్స్ ఉండటం వల్ల దానికి సంబం ధించిన కంటెంట్ అధ్యాయాలు ఎక్కువగా ఉండటం వల్ల చదవడానికి కొంత సమ యం ఇవ్వాలని అదేవిధంగా గ్రూప్ 2, 3 పోస్టులను పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వరుస పరీక్షలతో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురై చదవలేక పోతున్నారని. దీంతో వారు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొంత గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు సాయి, రాయి రాజా, ఇల్లంగి బాలకృష్ణ, కిషోర్, లత, చండి, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.ఎస్.ఆర్.ఫౌండేషన్ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఏ .ఎస్ .ఆర్. ఫౌండేషన్ సభ్యులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ కి బాన్సువాడలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అన్నారు.అనంతరం కాసుల బాలరాజ్ మాట్లాడుతూ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్, ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి సాయికుమార్,మన్నేసాయి ప్రసాద్, కల్లేటి సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆదర్శ ,కే.జీ. బి.జీ. పాఠశాలలను సందర్శించిన ఆర్డిఓ రమేష్ రాథోడ్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కొత్త బాద్ గ్రామంలో గల ఆదర్శ పాఠశాల, కేజీ బిజీ పాఠశాల, కళాశాలలను మంగళవారం బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పనితీరు, రికార్డులతో పాటు విద్యార్థులకు అందించే భోజన వసతి తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, లోపాలు కనిపిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తానే స్వయంగా తరగతి గదులకు వెళ్లి ,బోధన తీరును పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి పాఠశాల, కళాశాల, పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు




సమాచార హక్కువికాస సమితి మెదక్ జిల్లా
కాన్స్టిట్యూషన్ మెంబర్ బైండ్ల స్రవంతి లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా సమాచార హక్కు వికాస సమితి కాన్స్టిట్యూషన్ నెంబర్ బైండ్ల లక్ష్మణ్ తెలంగాణ ప్రజలు మెదక్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో తొలి ఏకాదశి పండుగ జరుపుకోవాలని పిల్లాపాపలతో అందరు సంతోషంగా ఆయురారోగ్యాలతో తొలి ఏకాదశి స్వాగతం పలకాలని సంప్రదాయపద్ధంగా జరుపుకుంటున్న మన తొలి ఏకాదశి పండుగకి మెదక్ జిల్లా ప్రజలకు ప్రతి ఒక్కరికి తొలి ఏకాదశి పండగ జరుపుకోవాలని కుటుంబ సమేతం గా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బైండ్ల స్రవంతి లక్ష్మణ్ మాట్లాడుతూ ఏ మంచిపని ప్రారంభించినా దశమి ఏకాదశులకోసం ఎదురుచూడటం ప్రజలకు అలవాటు. ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో, ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. పూర్వకాలంలో ఈ రోజునే సంవత్సరారంభంగా పరిగణించేవారు. వానకాలం మొదలైతే అనారోగ్యాలు తలెత్తడం సహజం. శరదృతువు యమ దంష్ట్రిక (యముడి కోర). ఉత్తరాయణం కన్నా దక్షిణాయనంలో పండుగలూ పబ్బాలూ ఎక్కువ. లంఖణం పరమ ఔషధం అనే ఉపవాస దీక్షకు నాంది తొలి ఏకాదశి.పురాణ నేపథ్యం మార్చుజి ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడంటారు. ఈ ఏకాదశిని పద్మఏకాదశిగా కూడా పిలుస్తారు. ఈ యోగ నిద్ర అనేది భూమి పై రాత్రి సమయాలు పెరుగుతాయి అన్నదానికి సూచన.తద్వారా ప్రజలలో నిద్రా సమయాలు పెరుగుతాయి. భవిష్యోత్తరపురాణంలో కృష్ణుడు ధర్మరాజుకు ఈ ఏకాదశి మహత్యంవివరించాడని ఉంది. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఈ నాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి అందరూ చాతుర్మాస్యదీక్ష చేసేవారు. తాళజంఘుడు అనే రాక్షసుని కుమారుడగు మురాసురునితో యుద్ధంలో గెలవలేక అలసిపోయిన విష్ణువు, తన శరీరము నుంచి జనింపజేసిన కన్యక నే "ఏకాదశి" అంటారు.ఏకాదశీ వ్రతాన్ని ఆచరించే రుక్మాంగదుడు- మోహిని రూపంలో వచ్చి ఏకాదశిపూట పొందుకోరిన రంభను తిరస్కరించాడట. ప్రస్తుతం మఠాధిపతులూ, సన్యాసం తీసుకున్నవారు మాత్రమే ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నారు. చతుర్మాస్యదీక్ష చేపట్టినవారు నాలుగునెలలపాటు ప్రయాణాలు చేయరు. కామ క్రోధాదులను విసర్జిస్తారు. ఆహారం విషయంలో కొన్ని నిషేధాలు పాటిస్తారు. జొన్న పేలాలు బెల్లం కలిపి దంచి పిండి చేస్తారు. రైతులు ఆరోజున కచ్చితంగా పేలపిండి తింటారు. ఏకాదశినాడు ఉపవాస నియమం లోకంలో స్థిరపడింది.సాంఘిక అంశం మార్చుజి ఈ ఏకాదశి ప్రజలలో ఉండే చైతన్యానికి ప్రతీక. యోగ నిద్ర అంటే... భూమిపై రాత్రి సమయాలు పెరుగుతున్నాయని చెప్పటానికి సూచన. అంటే ప్రజలలో నిద్రా సమయాలు పెరుగుతాయన్నమాట. వానాకాలంలో వచ్చే మొదటి ఏకాదశి కనుక దీనిని తొలి ఏకాదశి అని లౌకికంగా చెబుతారు పండితులు. ఏకాదశి అంటే పదకొండు. అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలు, మనస్సు కలిపి మొత్తం పదకొండు. వీటిని మనిషి తన అధీనంలోకి తీసుకువచ్చి వాటినన్నటినీ ఒకటిగా చేసి, అప్పుడు దేవునికి నివేదన చేయాలి. దీనివలన మనిషికి సహజంగా అలవడే బద్ధకం దూరమవుతుందని, రోగాలు దరిచేరకుండా ఉంటాయని, ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని ఒక నమ్మకం.

## జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్ష కార్యదర్శులుగా పల్లికొండ అన్నయ్య, బాలగంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. స్థానిక గాజుల్ పేట్ గంగపుత్ర సంఘంలో జిల్లా అధ్యక్షునిగా పల్లికొండ అన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా బాలగంగాధర్ ను జిల్లా లోని గంగపుత్రులందరు కలిసి నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడు పల్లికొండ అన్నయ్య మాట్లాడుతూ చెరువుల పై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలని, బిసి ఏ గ్రూపులో ఇతర కులాలను చేర్చొద్దని, గంగపుత్రులకు జిల్లా కేంద్రంలో సంఘ భవనానికి స్థలం, నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నూతన జిల్లా కార్యవర్గం ఇదే అధ్యక్షునిగా పల్లికొండ అన్నయ్య,ఉపాధ్యక్షులుగా ఈ. నారాయణ, టీ. సాయిలు,ప్రధాన కార్యదర్శిగా ఏ. బాల గంగాధర్, కోశాధికారిగా డి. సుధీర్, ప్రచార కార్యదర్శిలు ఎమ్. లింగం, ఎమ్. శ్రీనివాస్ కుమార్, సంయుక్త కార్యదర్శిలుగా ఎమ్. రాజు, వీ. దత్తు, పీ. అనిల్,ముఖ్య సలహాదారులుగా యు. బాలయ్య, పీ. నర్సయ్య, ఎమ్. వినోద్ కుమార్, ఎమ్. శ్యామ్,న్యాయ సలహాదారులుగా డి. రవికుమార్,గౌరవ సలహదారులుగా. ఆనంద్, డిసిసిబి, సొసైటీ డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఆలయాల్లో చోరీకి పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలో పలు దేవాలయాల్లో దొంగతనంకు పాల్పడిన నిందితుడికి మంగళవారం బోధన్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ 8నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదరాల రాణి తెలిపిన వివరాల ప్రకారం.మహారాష్ట్రలో బిలోలి తాలుక కొండల్ వాడి గ్రామానికి చెందిన జిత్తేవార్ గణేష్ అలియాస్ నర్సింలు(33)అనే వ్యక్తి ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలోని బాలత్రిపుర సుందరి అమ్మవారి ఆలయంతో పాటు గ్రామ శివారులోని చెరువు కట్టపై ఉన్న గంగమ్మ తల్లి ఆలయంలో చోరికి పాల్పడ్డాడని ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన కుంట శ్రీనివాస్ ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.చోరీకీ పాల్పడిన వ్యక్తి ఎడపల్లి బస్టాండ్ వద్ద అనుమానం స్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు గమనించి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు.నిందితుడు జిత్తేవార్ గణేష్ గా గుర్తించి బోధన్ కోర్టులో హాజరు పర్చడం జరిగిందని ఆయన తెలిపారు.నేరానికి సంబంధించి సాక్ష్యాదారాలు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టులో ప్రవేశపెట్టారు.ఈ కేసును వేగవంతం చేసి ఎనిమిది రోజులలో విచారణ పూర్తి చేసి సాక్ష్యాదారాలు రుజువు కావడంతో నిందితుడికి 8నెలల జైలు శిక్ష విధిస్తూ బోధన్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి తీర్పు చెప్పారని అదనపు పిపి తెలిపారు. కేసులో లైజన్ ఆఫీసర్ కె.శంకర్, కోర్టు సిడివో సాయన్నలు సహకరించారని ఆమె తెలిపారు.

## అమ్మమ్మపై మనువడు హత్యాచారం?

**ఖమ్మం:** డబ్బుల కోసం మనువడు అమ్మమ్మను హత్య చేసిన సంఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలోని రోటరీ నగర్లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ%. అమరబోయిన రాంబాయి(80) అనే వృద్ధురాలికి ఉదయ్(24) అనే మనువడు ఉన్నాడు. మద్యంతో పాటు జల్సాలకు అలవాటు పడడంతో అమ్మమ్మను వేధించుకొని పలుమార్లు ఉదయ్ డబ్బులు తీసుకునేవాడు. మంగళవారం ఉదయం అమ్మమ్మ డబ్బులు ఇవ్వకపోవడంతో ఆమెను అతడు హత్య చేశాడు. దీంతో స్థానికులు అతడిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అమ్మమ్మపై హత్యాచారం చేసినట్టు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## 19 నిర్వహించే చలో మాదిగ యాదగిరిగుట్ట సదస్సును విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జులై 19న యాదగిరిగుట్ట లక్ష్మీ ఫంక్షన్ హాల్ ఆవరణలో నిర్వహించే హాలో మాదిగ చలో యాదగిరిగుట్ట సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగా భూమయ్య మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు,ఈనెల 19 జరిగే హాలో మాదిగ చలో యాదగిరిగుట్ట రాష్ట్ర సదస్సును విజయ వంతం చేయాలని ఆయన కోరారు.ఈ సం దర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ మాట్లాడుతూ ఈ సదస్సు కు 33 జిల్లాల అధ్యక్షులు,జిల్లా ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శులు, మండల ఇన్చార్యులు, అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,అందరూ సిద్ధమై సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎడపల్లిలో ఆవుల చోరీకి విఫలయత్నం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దేవుని మాన్యానికి చెందిన ఆవుకు మత్తుమందు ఇచ్చి ఎత్తుకెళ్లేందుకు చేసిన ప్రయత్నం విఫలం కావడంతో చోరీకి పాల్పడిన వ్యక్తులు వాహనంలో పరారైన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.వివరాలిలా ఉన్నాయి.రాత్రి సమయంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు ఎడపల్లి గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో పడుకొని ఉన్న దేవుని మాన్యానికి చెందిన ఆవుకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఇన్నోవా టాప్ లేని వెహికల్ లో ఎత్తుకుపోవడానికి ప్రయత్నం చేయగా గ్రామస్తులు చూసి పట్టుకునే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు ఇన్నోవా వెహికల్తో పాటు పారిపోయారు. మత్తుమందు ఇంజక్షన్తో ఆవు అపస్మారక స్థితిలో ఉన్నా ఆవు పరిస్థితి బాగానే ఉందని పోలీసులు తెలిపారు.

## సూర్యాపేట జిల్లాలో గురుకుల పాఠశాల విద్యార్థిని అనుమానాస్పద మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని. అనుమాన స్పదంలో మృతి చెందిన విద్యార్థి మృతదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించిన హాస్టల్ సిబ్బంది. మృతురాలి బంధువులు రావడంతో అక్కడినుండి వెళ్లిపోయిన హాస్టల్ నిర్వాహకులు. నూతన్ కల్ మండలం మాశినపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని గా గుర్తింపు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే చేయాలి

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామ రెవెన్యూ శివారులో గల రుద్రమచెరువు ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 563 /564 లో గల 121 ఎకరాల భూమిని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పరిశీలించి అధికారులకు ఆదేశాలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బంజర,భూమిలో చిన్న తరహా, మధ్యతరహ పరిశ్రమలను స్థాపించుటకు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడం కొరకు స్థల పరిశీలన చేయడం త్వరలోనే సంబంధిత పరిశ్రమల మరియు ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వివరించి త్వరగా పరిశ్రమల స్థాపన చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు జనార్ధన్, రాములు, ఝాన్సీరెడ్డి, మాజీ సర్పంచ్ నలు రామచంద్రారెడ్డి, కొండరాజు, అజయ్, మల్లయ్య, పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బోనాల చెక్కులను పంపిణి చేసిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండుగలలో బోనాల పండుగ ముఖ్య మైనది. ఆషాఢమాసంలో తెలంగాణ ప్రజలు పండుగను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిఏటా బోనాల పండుగకు ప్రతి దేవాలయానికి సహకారం అంది స్తుంది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హయత్ నగర్ డివిజన్ పరిధి లో గల దేవాలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది.ఎల్.బి.నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి చేతుల మీదుగా ఆయా ఆలయ కమిటి సభ్యులకు అందచేయడం జరిగింది,ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది మరియు ఎల్.బి.నగర్ నియోజకవర్గ కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అడ్డుకోవాలి



**బొగ్గు గనుల వేయాలని రద్దు చేయాలి**

**సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి**

**సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఓపెన్ టెండర్ల రద్దుకై, రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ టెండర్ లో పాల్గొనకుండా, కేంద్ర ప్రభుత్వ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా మంగళవారం ఏరియా జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, బొగ్గు గనుల వేలాన్ని రద్దుచేసి, సిరుల తల్లి సింగరేణిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 139 సంవత్సరాల అపార అనుభవం ఉన్న సింగరేణికే సింగరేణి పరిధిలోని బొగ్గు గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వేల రద్దు, సింగరేణి గనుల కేటాయింపుకై, అన్ని కార్మిక సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, సింగరేణి కార్మికుల పరిశ్రమ అయినా సింగరేణిని కాపాడుకోవడానికి నిర్వహించు పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సెక్టార్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో సింగరేణిని ఓపెన్ పాల్గొనుటకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిందని, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వేలం పాటలో సింగరేణిని పాల్గొనాలని చెప్పడం తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెకాయ లాంటి సింగరేణిని నిర్వీర్యం చేయడమే అవుతుందన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పరిశ్రమలను ఆదానీ, అంబానీ లకు ఏజెంట్లకు మారి అప్పనంగా అప్పగిస్తుందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మిక వర్గం ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ అధ్యక్షుడు జక్కుల నారాయణ, ఏరియా అధ్యక్షుడు జక్కినబోయిన శ్రీనివాస్, కేంద్ర కమిటీ నాయకులు వెల్డి సుదర్శన్, పార్వతి రాజిరెడ్డి, బోనాల శ్రీనివాస్, టిఎన్టియు నాయకులు బి సంజయ్ కుమార్, ఠాకూర్ మణిరాం సింగ్, గద్దల నారాయణ, తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులు నీరేటి రాజన్న, మిట్టపల్లి కుమారస్వామి, జయ్ పాల్, ఐఎఫ్టియు నాయకులు టి శ్రీనివాస్, ఎండి జాఫర్, ఏఐఎఫ్టియు నాయకులు రాములు, పోచమల్లు, ఐఎఫ్టియు నాయకులు ఎం సురేందర్, ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం పై సైబరాబాద్ పోలీసులకు అవగాహన సదస్సు

**"యువతి యువకులు లు మత్తుపదార్థాలకు బానిసై**

**తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు...**

**యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి... డీసీపీ సృజన**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ (డబ్ల్యూ సి ఎస్ డబ్ల్యూ ) డీసీపీ సృజన కర్ణం అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్య వినియోగంపై సైబరాబాద్ పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ... గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామన్నారు. డ్రగ్స్కు సంబంధించిన ఫిర్యాదుల కోసం 87126 71111 కి కాల్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. అమృత ఫౌండేషన్ ఎన్ జి ఓ డైరెక్టర్ పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి కూడా ఈ సమస్యను ఉ టంకిస్తూ, "యువతులు మత్తుపదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తులను అంధకారంగా మారుస్తుంది, వారు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ఉమెన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, అమృత ఫౌండేషన్ ఎన్జిఓ డైరెక్టర్ మరియు పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి, డబ్ల్యూ సి ఎస్ డబ్ల్యూ ఏసీపీ ప్రసన్న కుమార్, ఇన్ స్పెక్టర్ సునీత, ఏ హెచ్ టి యూ ఇన్ స్పెక్టర్ జేమ్స్ బాబు తదితరులు పాల్గొన్నారు....

## అమ్మ మాట అంగన్వాడి బాట పట్టిన విద్యార్థులు




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలోని గ్రామస్తులు పెద్దలు తల్లిదండ్రులు గ్రామంలోని అంగన్వాడి పాఠశాలకు ప్రతి ఒక్కరూ పంపివ్వాలని వారికి పౌష్టిక ఆహారంతో సహా పాఠశాలలో డ్రస్సు వారికి ఆటపాటలతో విద్యా బోధన కొన్ని ఆటల పరికరాలతో ఆటలు ఆడిపియడం వారికి ప్రతిరోజు ఒక గుడ్డును ఇస్తూ మధ్యాహ్నం వేళలో పండ్లు బిస్కెట్లు ఇచ్చి పాఠశాలలో అక్షరాభ్యాసాన్ని తల్లిదండ్రుల కన్నా అంగన్వాడి పంతులమ్మలే ఆ పిల్లలకు సేవలు అందిస్తూ ఆటపాటలతో విద్యను బోధిస్తూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ అంగన్వాడీ కేంద్రానికి తీసుకువెళ్లి వారికి ఆటపాటలతో విద్యను బోధిస్తూ పై చదువుల కోసం వారిని తయారు చేస్తూ ఆయతో వారికి సఫర్యాలు చేస్తూ సేవలు అందిస్తున్నామని అంగన్వాడి కేంద్రంలోని ఉపాధ్యాయులు ఆయాలు పిల్లలతో గ్రామంలో ఊరేగింపుగా ఈరోజు బడి బాటకు రావాలని పిలుపునిచ్చారు, గ్రామంలో పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో తోలి పోవాలని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు

**రిమాండ్ కి తరలించిన పోలీస్లు..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ ని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. వివేకానంద నగర్,కూకట్ పల్లి లో జీవించే మార్పల్లి కిరణ్ రాయ్ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు బానిస అయి,అవసరాల కోసం డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడే వాడు,కాలనీలలో ఇళ్ల ముందు,మెట్రో స్టేషన్ పార్కింగ్ లలో పార్క్ చేసే వాహనాలను దొంగతనం చేసేవాడు.కూకట్పల్లి క్రైమ్టీం ఏరియాలో తిరుగుతుండగా,ఈ వ్యక్తి భాగ్యనగర్ ఏరియా లో ఎఫ్ జెడ్ బండి మీద నెంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతుండగా, అతన్ని ఆపి బండి డాక్యుమెంట్స్ చెక్ చేయగా ఏటువంటి డాక్యుమెంట్స్ చూపించలేదు. తరవాత ఎంక్వైరీ లో అది దొంగతనం చేయబడిన బండి అని తెలిసింది. విచారణ లో భాగంగా అతన్ని పోలీసు స్టేషన్ కి తీసుకొని వచ్చి ఎంక్వైరీ చేయగా అతన్ని దగ్గర నుంచి వేరు వేరు పీఎస్ లలో నమోదు చేయబడిన కేసులకి సంబంధించిన 10 బండ్లు రికవరీ చేయడం జరిగింది.ఇతని మీద ఇంతకు ముందు దొంగతనాల కేసులు కూడా ఉన్నాయి. ఇతను ఇంతకు ముందు కూడా కుకట్ పల్లి పోలీస్ స్టేషన్ నుంచి రిమాండ్ చేయబడి గత నెల రోజుల క్రితం రిలీజ్ అయినాడు,కూకట్ పల్లి పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు...

## రైతులందరికీ రుణ మాఫీ వర్తింప చేయాలి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బ్యాంకులో వడ్డీ అసలు చెల్లించి రైతులందరికీ రుణ మాఫీ వర్తింపచేయాలని కోరుతూ మంగళవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపికెఎస)నాయకులు ఎడపల్లి తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ.... సందర్భంగా కౌలు రైతుకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం కల్పించాలి బ్యాంకులో రుణాలు చెల్లించిన వారికి గతంలో రుణమాఫీ వచ్చిన వారికి కూడా వర్తింప చేయాలని వారు కోరారు. ఇందులో సన్న కారు రైతులు ఉన్నారని బ్యాంకుల్లోతిసుకున్న వారికి వడ్డీకి వడ్డీ పెరిగిపోతుందని అప్పు సప్పు చేసి రుణాలు కట్టిన వారి రైతులకు మాఫీ రాలేదు బ్యాంకులో వడ్డీ అసలు చెల్లించి వారికి రైతులందరికీ మాఫీ వర్తింప చేయాలి వాళ్లను ఆదుకోవాలని అన్నారు.చాలామంది రైతులు కవులుకు చేస్తూ జీవిస్తున్నారు. ఈ కవులు రైతులకు గుర్తింపు కార్డులు లేవు రాష్ట్ర ప్రభుత్వము రుణ సౌకర్యం కొరకు కార్డును వారికి బ్యాంకు లోను కల్పించాలి.మన రాష్ట్రంలో చాలామంది సన్నకారులు చిన్న కారులు రైతులు ఉన్నారు. రెండు ఎకరాల నుంచి మూడు ఎకరాల వరకు ఉన్న రైతులకు ఎకరానా 15వేల నుంచి ఒక ఎకరంకు 30000 పెంచి ఇవ్వాలని అన్నారు. గత కేసిఆర్ 100 ఎకరాలు ఉన్న వారికి ఇచ్చారని రైతులు రోజురోజుకు ధరలు పెరుగుతు అతివృష్టి అనావృష్టితొ నష్టపోతున్నారు.వీరికి రైతు భరోసా పెంచి ఇవ్వాలి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్,కాశ రవి, శ్రీపతి మల్లేష్,రెంజల్ చిన్న పోశెటి,సుదర్శన్,జల్ల గంగాధర్, పాల్గొన్నారు.

## శ్రీరంగం నుండి తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ

**తిరుమల:** ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరంగం శ్రీ రంగనాథస్వామి తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం ఉ దయం శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కన గల తిరుమల పెద్ద జీయర్స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి శేఖర్ బాబు, తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం కలిసి పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడ వీధుల ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకెళ్లారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-07-2024


# నేడే తొలిఏకాదశి

## స్వర్ణగిరీ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామివారికి లక్ష తులసి సహస్రనామార్చనలు

### కలియుగ దైవానికి నిత్యం సుప్రభాత సేవలు,లక్ష్మీ అమ్మవారికి గోప్రష్ట దర్శనం

### శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష తులసి సహస్ర నామార్చన సేవలు నిర్వహించబడనున్నాయని స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ, గోపికృష్ణ లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి తిరుమల క్షేత్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామికి నిత్య కైంకర్యములలో భాగంగా నిత్యం శుభోదయం 5 గంటలకు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ఆలయ అర్చకులచే సుప్రభాత సేవలు నిర్వహించబడు తున్నాయని ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. అనంతరం లక్ష్మీ అమ్మవారు కొలువైన ఉన్న గోపృష్ఠ దర్శన భాగ్యాన్ని వేలాది భక్తులకు కల్పించారు.ఆలయ అర్చకులు ఉదయం 7 గంటలకు వేయి నామాలను పటిస్తూ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు సహస్రనామార్చన కార్యక్రమానికి భావిస్తుంటారని వారన్నారు. అనంతరం స్వర్ణగిరీశునికి స్వామివారి కల్యాణ మండపంలో



వేద మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల నడుమ ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం ఆలయంలో అంగరంగ వైభవంగా వందలాది భక్తుల మధ్య నిర్వహించగా కళ్యాణం కమనీయం అంటూ భక్తులు భక్తి పారావస్యంతో తిలకించారు. స్వామివారి ధర్మ దర్శనానికి గంటన్నర సమయం , ప్రసాదాల విక్రయాల క్యూ లైన్ లలో అర గంట సమయం పడుతుందని వారు తెలిపారు. స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా నిత్యం 3వేల మంది భక్తులకు పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ, మురళీకృష్ణలు వివరించారు. తెలిపారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించు లక్ష తులసి సహస్రనామార్చన కార్యక్రమాన్ని లక్షలాది భక్తులు పాల్గొని కనువిందు చేయాలని పిలుపునిచ్చారు.

## కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ముఖ్య అతిది గా పాల్గొని కూకట్పల్లి మ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంఆర్వో తో కలిసి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు, లబ్ధిదారుల కు అందజేశారు. మొత్తం 235 మంది లబ్ధిదారుల కు చెక్కులు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు స్థానిక బీఆర్ ఎస్ పార్టీ నాయకులు అధికారులు, లబ్ధిదారులు, పాల్గొనడం జరిగింది..

# మాజీ సర్పంచ్ హత్యను ఛేదించిన పోలీసులు

### లొంగిపోయిన ముగ్గురు నిందితులు, మరో నిందితుని కోసం గాలింపు

### భూతగాదాలు, వ్యక్తిగత కక్షలతోనే మర్డర్

### డీసీపీ రాజమహేంద్ర నాయక్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురహాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ హత్యను పోలీసులు ఛేదించారు. కాంగ్రెస్ నాయకుడు పల్లె మల్లేష్, అతని కుమారుడు మురళి, మరికొంతమంది కలసి దేవేందర్ ను హతమార్చారని డీసీపీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. మంగళవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ అంబటి నర్సయ్యలు పత్రికా సమావేశం నిర్వహించి, నిందితులను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.... దేవేందర్ హత్యకు భూతగాదాలే కారణమన్నారు. బురహాన్ పల్లి గ్రామ శివారులోని 3 ఎకరాల భూమి విషయంలో దేవేందర్, మల్లేష్ మధ్య తగాదాలు వచ్చాయన్నారు. 2022లో మల్లేష్ పై హత్యాయత్నం జరగ్గా దేవేందర్, మరికొందరిపై రాయపర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఆ తర్వాత కూడా తనను హత మార్చడానికి దేవేందర్ ప్రయత్నిస్తున్నాడని అనుమానించిన మల్లేష్, దేవేందర్ ను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాడన్నారు. ఈ క్రమంలో జులై 7వ తేదీన మల్లేష్, అతని కొడుకు మురళి, చెన్నరాయుడు, మరికొందరు కలసి దేవేందర్ ఇంటికి వెళ్లి హ్యామర్ తో అతన్ని



కొట్టి చంపారన్నారు. నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తుండడంతో అందులో ముగ్గురు (పల్లె మల్లేషం, చెన్నరాయుడు, గోవింద్) మంగళవారం వర్ధన్నపేటలో డీసీపీ ముందు లొంగిపోయారు. ఈ కేసులో ఏ-1 నిందితుడు పల్లె మురళి, మిగిలిన నిందితుల కోసం 3 బృందాలతో గాలిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ సూర్య ప్రకాష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

### వాడవాడన మొక్కలు నాటడం అంటే జన్మభూమిని రక్షించుకున్నట్లే

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భవిష్యత్తు తరాల కోసం గ్రామ గ్రామాన మొక్కలు నాటి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్వహించు వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు వలిగొండ మండలంలో ప్రభుత్వ అధికారులు చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాలలో ఆయన పాల్గొని విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మొక్కలు పెంచడంతో మానవులు వారి మనుగులను సాధిస్తారని అన్నారు. అంతేగాక ప్రభుత్వ అధికారులు, సామాజిక ఉద్యమకారులు ప్రతి గ్రామంలో పర్యటించి విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి నప్పుడే భవిష్యత్తుతరాలు వారి మనుగడను సాధిస్తాయని వివరించారు. వన మహోత్సవాన్ని ప్రారంభించడం వెనుక ఉన్న నినాదం మాతృభూమిని రక్షించడమే. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ , మాజీ దేశ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కూడ వన మహోత్సవ పండుగ ఆవశ్యకత గురించి దేశ ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించే వారని ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితులలో చెట్లను పెంచడం ఎంత అవసరమో మనందరికీ తెలుసన్నారు. ప్రజలు తమ ఇళ్లవద్ద, ఆఫీసులు, పాఠశాలలు, కళాశాలలో కలిగి ఉన్న ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని కోరారు.అంతేకాక సామాజిక మాధ్యమాల ద్వారా మరింత అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని. మొక్కలు నాటే లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఇంటింటి సంబంధిత అధికారులు మొక్కలు పంపిణీ చేసి, వాటి సంరక్షించే విధంగా ప్రజలకు తెలియజేయాలని కోరారు. భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతవరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతేశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి, కౌన్సిలర్ పంగరెక్క స్వామి, కౌన్సిలర్స్ వార్డ్ ఆఫీసర్ శరఫరోద్దీన్ ప్రజలు, మహిళా సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు లాకప్‌లో పెళ్లికొడుకు మృతి

**భోపాల్:** పెళ్లి మండపంపై కూర్చోవలసిన పెళ్లికొడుకు పోలీసు కస్టడీలో మరణించిన విషాద ఘటన తీవ్ర స్థాయిలో నిరసనలకు, ఆందోళనలకు దారితీసింది. న్యాయం కోసం కలెక్టరేట్‌ను ముట్టడించిన మృతుడి బంధువులలో కొందరు మహిళలు బహిరంగంగా తమ వస్త్రాలను విసర్జించి నిరసన వ్యక్తం చేయడం సంచలనం సృష్టించింది. మధ్యప్రదేశ్‌లోని గుణలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం మరికొద్ది సేపట్లు పెళ్లి ఊరేగింపు(బారాత్) ప్రారంభం కావలసి ఉండగా షేర్వానీ ధరించి పెళ్లి కొడుకుగా ముస్తాబవుతున్న 25 ఏళ్ల పార్ధీ కులానికి చెందిన దేవ పార్థి అనే యువకుడిని పోలీసులు ఒక చోరీ కేసులో అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళారు. దేవ పార్థీ గుండెపోటుతో మరనించినట్లు అదే రోజు రాత్రి పోలీసులు అతని బంధువులకు సమాచారం అందచేశారు. దీంతో ఆగ్రహంతో రగిలిపోయిన పార్థీ బంధువులు పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేశారు. ఛాతీ నొప్పి రావడంతో దేవాను మయానా ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి జిల్లా ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందచేశామని, డాక్టర్లు 45 నిమిషాలు సిపిఆర్ చేసినా దేవా బతకలేదని అదనపు ఎస్పి మాన్ సింగ్ ఠాకూర్ తెలిపారు. అయితే తమకు అక్కడ న్యాయం దక్కదని నిర్ణయించుకున్న మృతుడి బంధువులు మంగళవారం కలెక్టరేట్ చేరుకున్నారు. అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో నిస్పృహ చెందిన కొందరు మహిళలు తమ వస్త్రాలను తొలగించి వివస్త్రులై నిరసన తెలిపారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దేవా పార్థీతోపాటు అరెస్టు చేసిన అతని మామ గంగారాంకు రక్తసిక్త గాయాలయ్యాయని, అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందచేయాలని వారు డిమాండు చేశారు. 25 ఏళ్ల యువకుడు గుండెపోటుతో ఎలా మరణిస్తాడని వారు ప్రశ్నించారు. పోలీసులు పెట్టిన చిత్రహింసలకే దేవా మరణించాడని వారు ఆరోపించారు. దేవాకు భోపాల్‌లో అటాప్సీ నిర్వహించాలని వారంతా పట్టుపట్టారు.

# పెద్ద మొత్తంలో ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు పక్కదారి...?

### కొన్ని చోట్ల ప్రభుత్వ ఉద్యోగుల చేతివాటం?

### జిల్లాలో అధికారుల పర్యవేక్షణ కరువు..!

### తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పుట్ట భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:




రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేస్తూ ఉంటుంది... అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి పాఠ్యపుస్తకాలను మొదట జిల్లా విద్య శాఖ ఆఫీసుకి తర్వాత మండలల్లో ఉండే ఎంఈఓ ఆఫీసులకు అందజేస్తుంది.తరువాత ఎంఈఓ ఆఫీసులో నుంచి... గ్రామాలలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యని బట్టి పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుల కి పంపిణీ చేస్తారు.అన్ని గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలలకు పుస్తకాలు చేరిన తర్వాత.అక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులకు వాటిని పంపిణీ చేస్తారు.కానీ ఇక్కడ కొంతమంది ఉపాధ్యాయులు ఆ ప్రభుత్వం నుంచి వచ్చినటు వంటి ఉచితమైన పుస్తకాలను.కొంతమంది బయట వ్యక్తులకి ఇవ్వటం జరుగుతోంది.కొత్త వాటిని బయట వ్యక్తులకు ఇచ్చి.వారి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి క్రితం సంవత్సర విద్యార్థుల నుంచి తీసుకున్నటువంటి పాత పుస్తకాలను ఇస్తున్నారు.జిల్లాలలో కొన్ని పాఠశాలలో ఇలాగే కొన సాగుతుంది. విద్యాశాఖ నుంచి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం దీనికి ముఖ్య కారణం..కొన్ని పుస్తకాలను ఉచితంగా ఇస్తున్నప్పటికీ మరికొన్ని పుస్తకాలను డబ్బులకి అమ్ముకుంటున్నారు..ఈ పుస్తకాలను ప్రైవేటు పాఠశాలలో వ్యతిరేకిస్తున్నాయి.ప్రభుత్వం నుంచి ఏదైనా ఎంక్వైరీ జరిగితే మా పాఠశాలకు ఇద్బంది కలుగుతుంది ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను తీసుకున్నా తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియ జేస్తున్నారు. కానీ విధ్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు.ఈ పాఠ్యపుస్తకాల వివరాలు తెలియాలంటే ఏ పాఠశాలకి ఎన్ని బుక్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు వాటి లెక్కల్ని మొదట ప్రభుత్వం చూస్తూ.ఎన్ని విద్యార్థులకి ఇచ్చారు చూస్తే.తప్పూ చేసిన వారు దొరికి పోతరు.పాఠ్య పుస్తకాలు పక్కదారి పట్టకుండా నిజమైన అర్హుల నిరుపేద విద్యార్థులకు అందాలని ,విద్యాశాఖ అధి కారులు పర్యవేక్షణ జరపాలని మా తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం తరపున కలెక్టర్ నీ కోరు తున్నాను.లేనియెడల తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అన్నిచోట్ల దశలవారీగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్‌లపై అవగాహన అవసరం

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

### మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది

### త్వరలో ఆరోగ్య కార్డులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు...

### టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...







## దాశరథి ప్రాంగణాన్ని పరిశీలించిన

### ఎమ్మెల్సీ, దాశరథి శత జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు

### తక్కెళ్ళపల్లి రవీందర్రావు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




అందరం కలిసికట్టుగా పార్టీలకు అతీతంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు శత జయంతి ఉత్సవాలు జరుపుకుందామని ఎమ్మెల్సీ, దాశరథి శత జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు. మంగళవారం ఆయన జన్మస్థలమైన చిన్న గూడూరు మండల కేంద్రంలో ఈనెల 22న దాశరథి శతజయంతి ఉత్సవాల ప్రారంభం జరగనున్న నేపథ్యంలో దాశరథి ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనపై ధిక్కార స్వరం వినిపించిన ఆ మహనీయుని శతజయంతి వేడుకలు ఈనెల 22న దాశరథి పురిటిగడ్డ చిన్నగూడూరు దాశరథి ప్రాంగణం నుంచే ప్రారంభం అవుతాయని అన్నారు. బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి కులవృత్తిని ఎంచుకోక తన అక్షరాలనే ఆయుధాలుగా మార్చి పుస్తకాలపై లెక్కించిన గొప్ప మహాకవి అని అన్నారు. దాశరథి నిజామాబాద్ జైలు జీవితం అనుభవించిన కారగారాన్ని నేను ఈ మధ్యకాలంలో సందర్శించానని అది చానా భయంకర ంగా ఉందని అన్నారు. అలాంటి కారాగారంలో ఆ బ్రాహ్మణ బిడ్డ దెబ్బలకు ఓర్చుకుంటూ ఎంత నరకం అనుభవించాడొ అది తలుచుకుంటేనే నరాలు పొంగుతున్నాయని అలాంటి మహాకవి దాశరథి శత జయంతి ఉత్సవాలు గ్రామస్తులు పార్టీలకు అతీతంగా కమిటీ వేసుకుని ఘనంగా జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా 150 బైకులతో చిన్నగూడూరు దాశరథి ప్రాంగణం నుండి మానుకోట వరకు ర్యాలీ నిర్వహించాలని అన్నారు. దాశరధి శతజయంతి ఉత్సవ వేడుకలకు కవులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని కావున మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్ మాట్లాడుతూ చిన్న గూడూరు గ్రామంలో పుట్టి మహాకవిగా గొప్ప కవితలు తెలంగాణ ఉద్యమం కోసం తూటా లాంటి మాటలు రాసిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి శత జయంతి వేడుకలు తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అధ్యక్షతన జరగడం చాలా ఆనందంగా ఉందని అన్నారు తప్పకుండా దాశరథి శత జయంతి ఉత్సవ కమిటీ వేసుకొని వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, కౌన్సిలర్ వేణు, కన్న, మదత వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు గుగులోతు లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ చిన్న గూడూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ బాధావత్ సురేష్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు గాడి పెల్లి అనిల్, గుణగంటి మోహన్, దాశరథి గ్రంధాలయ చైర్మన్ గాడి పెల్లి సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# పెద్దయ్యకుంట కబ్జాకు గురి..!

## గ్రామస్తు(రైతు)ల ఆరోపణ...

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ పరిధిలోని నక్కలపల్లి గ్రామ శివారులోని పెద్దయ్యకుంట అనే చెరువును కొంతమంది సహకారంతో ఓ వ్యక్తి కబ్జాకు గురిచేశాడని గ్రామస్తులు (రైతులు) ఆంజనేయులు, యుగంధర్, సాంబయ్య ఆరోపణలు చేశారు. వారు మాట్లాడుతూ.... మా గ్రామంలోని ఈ చెరువు సుమారు 100 సంవత్సరాల పైబడి చరిత్రను కలిగి ఉన్నదని, చెరువు సర్వే నెంబరు 4, విస్తీర్ణం ఎ.28-32 గుంటల భూమికి వాటాదారులము 76 మందిమి, కానీ 20 మంది పేరుమీద భూమి పట్టాను కలిగి ఉన్నామని, ఐతే ఈ భూమిని ఓ వ్యక్తి 2013లో 16 మంది పెద్దమనుష్యులను సృష్టించి, గ్రామ ప్రజలను పిలిచి, మన పెద్దయ్యకుంట చెరువు మున్సిపల్ కార్పోరేషన్లో పడితే మనకు ఏమి రాదు అనే భ్రమను కల్పించి, భయబ్రాంతులకు గురిచేసి బేరం పెట్టడం జరిగిందని ఆరోపించారు. అట్టి భూమిపై కొన్ని ఉమ్మడి కుటుంబాలము అందరం కలిసి 2014లో ఒక్కరి పెరుమీద కోర్టులో కేసు వేశామని, కేసు నెం. 50/2014, కేసునడుస్తుండగానే అతన్ని ఆ వ్యక్తి 2018 సంవత్సరములో మభ్యపెట్టి, ప్రలోభాలకు గురి చేసి, భూమిని లక్షల రూపాయలకు కొనుగోలు చేశానని తెలిపి, కేసును నిర్వీర్యం చేశాడన్నారు. అనంతరం మల్లీ మా కుటుంబాలము మూకుమ్మడిగా కలిసి గత వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ దృష్టికి తీసుకెళ్ళగా ఎమ్మెల్యే స్పందించి, నాడు మా చెరువు కట్ట పూడ్చివేత పనులను ఆపి, చెరువులో ఏ పని జరుగకుండా, అక్కడికి వచ్చిన వాహనాలను వెనక్కి పంపించారు. అప్పుడు మా గ్రామ ప్రజలకు కాస్త న్యాయం జరిగిందన్నారు. కానీ తరువాత ఆ వ్యక్తి అగ్రవర్ణాలకు ఆ భూమిని అమ్ముకుంటు, సొమ్ము చేసుకుంటూ, వచ్చిన డబ్బులతో 16 మంది పెద్దమనుషులు, ఆ వ్యక్తి ఇష్టానుసారంగా మా ఊరి ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తిని ఎవరైనా వాటాదారులు వెళ్ళి మా భూమి మాకు కావాలని అడిగితే వారిని నానా భూతులు తిడుతున్నాడని, మా ఊరి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ మా దళితులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపణలు చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మాపై దయ తలచి, స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, ప్రజా ప్రతినిధులు మా సమస్యపై స్పందించి, మా చెరువు మాకు దక్కేలా చర్యలు తీసుకుని, మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నామని తెలిపారు.

# ఐలోని మల్లన్నకు ప్రత్యేక పూజలు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మహిమగల శ్రీ మల్లిఖార్జున స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. స్వామి వారికి ప్రత్యేక పూజలలో మాససంక్రమణ సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, శ్రీ గొల్లకేతమ్మ, బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం, ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### తొలి ఏకాదశి పర్వదినాన శాకాంబరీ అలంకరణలో శ్రీ భ్రమరాంబికా అమ్మవారి దర్శనం ..స్వామి వారికి ప్రత్యేక పూజలు

బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రీ భ్రమరాంబికా అమ్మ వారు శాకాంబరీ (కూరగాయలతో) అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారని, శ్రీ స్వామి వారికి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆకేరు వాగు నుండి కొత్త జలాలను అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛరణలతో తీసుకువచ్చి, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడం జరుగుతుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీ స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



రోడ్డు ప్రమాదంలో గాయాడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున నాగారం మండలం ఫణిగిరి గ్రామ శివారులోని సూర్యాపేట జనగాం జాతీయ రహదారి 365బి పై తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్ లారీని నిర్లక్ష్యంగా నడిరోడ్డుపై సిగ్నల్ లేకుండా ఆపివేయగా అటు వైపుగా జాజిరెడ్డి గూడెం మండలం పర్సాయ పల్లి గ్రామానికి చెందిన బైరబోయిన సైదులు పాల వ్యాపారి, రోజువారి లాగానే తన వ్యానులో పాల వ్యాపారం కోసం వేకువ జామున వెళ్తుండగా వెనుక వైపు నుంచి ఆగివున్న లారీ ని ఢీకొట్టగా సైదులు రెండు కాళ్ల విరిగి ఛాతీలో బలంగా గాయాలు అయ్యాయి, చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## సినీ నటుడు రాజ్ తరుణ్ కు పోలీసుల నోటీసులు

హైదరాబాద్: లావణ్య అనే యువతిన ఎన్నో ఏళ్ల వాడుకుని వదిలేసిన సినీ నటుడు రాజ్ తరుణ్ కు నార్సింగి పోలీసులు విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు. ఈ నెల 18లోపు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. బిఎన్ఎస్ఎస్ 45 కింద ఈ నోటీసులు ఇచ్చారు. రాజ్ తరుణ్ నటి మాల్వీ మల్హోత్రా పరిచయమయ్యాక ఎన్నో ఏళ్లుగా సహ జీవనం చేసిన లావణ్యను దూరం పెట్టాడు. మాల్వీ మల్హోత్రా తో పాటు ఆమె సోదరుడు మయాంక్ తనను బెదిరించారని లావణ్య కేసు పెట్టింది. తీవ్ర నిరాశకు లోనైన ఆమె చివరికి ఇటీవల ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేసింది. కానీ పోలీసులు ఆమెను సకాలంలో కాపాడి కౌన్సలింగ్ ఇచ్చారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను ఛేదించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఘా అన్నారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో వరంగల్ పోలీసుల ఆద్వర్యంలో విద్యార్థులతో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వయస్సు ప్రభావమో, అట్రాక్షన్ వల్లనో కాని డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు నాశనము అవుతాయని విద్యార్థులను హెచ్చరించారు. గంజాయి డ్రగ్స్ వంటి వాటి జోలికి వెళ్లొద్దని.. అలాంటి వారు ఎవరైనా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిపి విద్యార్థులను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గంజాయి డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, మామునూరు ఏసిపి తిరుపతి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి నమిండ్ల క్లైమెంట్ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాసి మోహన్ మాదిగ ఆదేశానుసారం కాశీబుగ్గ ప్రవేట్ హాల్లో వరంగల్ జిల్లా ఇంచార్జి నమిండ్ల క్లైమెంట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట వద్ద లక్ష్మీఫంక్షన్ హాల్లో ఈనెల 19న నిర్వహించే, రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల సదస్సును విజయవంతం చేయాలని, ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని, వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం జరిగే రాష్ట్ర మహా సదస్సును వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామ కమిటీల బాధ్యులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల బిక్షపతి, జిల్లా ఉపాధ్యాక్షులు చింతా జోసోబ్, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-07-2024


## హామీల అమలుకై దశల వారి ఆందోళనలు

టైమ్స్ఆఫ్ వార్త-తొర్రూరు:



తెలంగాణ రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలుచేయాలనీ, దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాబంద తొర్రూర్ డివిజన్ కార్యదర్శి, ముంజంపల్లి వీరన్న అన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను తొర్రూర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జులై 22న మండల కేంద్రాలలో, 29న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి తెల్లరేషన్ కార్డు ఇవ్వాలని, అది ఉంటేనే ఋణ మాఫీ అన్న షరతులు సరికాదన్నారు. ఇంటి స్థలం గృహ నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, అందుకోసం లక్షల మంది గత 10సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. పెన్షన్లను పెంచి, అమలు చేయాలని, రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని,10 ఎకరాల లోపు రైతులందరికీ రైతు భరోసాను ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా వర్తింపచేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రూ.12,000 వేల జీవన భృతిని వెంటనే మంజూరు చేస్తూ, భవన నిర్మాణ ఇతర సంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచుతూ, ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను ఇవ్వాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తూ జాబ్ కాలండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యుద్ధం ప్రాతిపదికన ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే మండల, జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి చింతా నవీన్, యాకయ్య, వెంకటయ్య, సోమన్న, రాములు, ప్రవీణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు ఎత్తేయాలి

(మొదటి పేజీ తరువాయి)..



గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు పెట్టలేదని, రూ.లక్ష రుణమాఫీ చేసిందని గుర్తుచేశారు.

### రేషన్‌కార్డుతో కొట్లాట పెట్టుడే

రేషన్‌కార్డుతో లింక్ పెట్టడం అంటే కుటుంబంలో కొట్లాట పెట్టుడేనని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సంసారం వేరుపడ్డా రేషన్‌కార్డు ఒకటే ఉంటుందని, రేషన్‌కార్డులో విడిపోనంత మాత్రాన అర్హులు కాకుండా పోతారా? అని ప్ర శ్నించారు. తండ్రికి రుణమాఫీ చేస్తాం, కొడుకుకు చేయం అంటే వారి మధ్య కొట్లాట పెట్టినట్టేనని స్పష్టంచేశారు. ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నవారికి ఏడు నెలలైనా కార్డులు ఇవ్వలేదని గుర్తుచేశారు. కార్డు లేదని రుణమాఫీ చేయకపోవడం దగా చేయడం కాదా? అని నిలదీశారు.

### ఆ వడ్డీని ప్రభుత్వమే కట్టాలి

అసలు, వడ్డీ కలిపి రెండు లక్షలు మాఫీ చేస్తమన్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9 నాడే మాఫీ చేస్తాం అన్నారని, డిసెంబర్ నుంచి మాఫీ అయ్యే వరకు పడిన వడ్డీ ఎవరు భరించాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతులు ఇచ్చే సమాచారానికి, తప్పులకు వారే బాధ్యులంటూ రైతులను బెదిరించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. గతంలో సీఎం మాట్లాడుతూ.. రేషన్‌కార్డు ప్రామాణికం కాదు అన్నారని, నాలుగు రోజుల తర్వాత రేషన్‌కార్డే ప్రామాణికం అంటున్నారని మండిపడ్డారు. రుణమాఫీకి షరతులు పెట్టి, వ్యాపారంలో చేసినట్టుగా రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు.

### అవి అమలు చేస్తే రాజీనామాకు సిద్ధం

బాండ్ పేపర్ మీద రాసిచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 హామీలు సహా ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు మరోసారి స్పష్టంచేశారు. దానికి కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తన కు ఎమ్మెల్యే పదవి ముఖ్యం కాదని స్పష్టంచేశారు. కొండనాలుక మందేస్తే ఉన్న నాలుక పోయినట్టుగా పరిస్థితి తయారైందని, ఎకరాకు రూ.7,500 రైతు భరోసా, నాలుగు వేల పింఛన్ అమలు చేయకపో గా, రెండు వేల పింఛన్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు, విద్యార్థి భరోసా కార్డు ఇస్తే అప్పుడు తన పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. పదవిలో ఉన్నామని గొంతు చించుకొని మా ట్లాడితే లాభం లేదని చురకలేశారు.

## జులై 21న అఖిల పక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి)..

దినాన్ని టిఎంసి పాటిస్తోంది. ఈ కాల్పులు జరిగిన సమయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. 1998 జనవరి 1న తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సంవత్సరం జులై 21న అమరవీరుల సంస్మరణార్థం ర్యాలీ నిర్వహిస్తోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జులై 22న ప్రారంభమై ఆగస్టు 12న ముగియనున్నాయి. జులై 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి హుండి లెక్కింపు





టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మహిమ గల ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కింపును మంగళవారం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.... స్వామి వారి ఆదాయం మార్చి నెల తేది 28.03.2024 నుండి తేది.16.07.2024 జులై నెల వరకు (109 రోజులకు) రూ.24,93,422 రూపాయలు (హుండీ ద్వారా), వివిధ టికెట్స్ ద్వారా ఆదాయం రూ.90,77, 405 రూపాయల ఆదాయం, మొత్తం రూ.1,15,70,827/- (టికెట్స్, హుండీ కలిపి) స్వామి వారికి భక్తులు సమర్పించిన ఆదాయమని, మిశ్రమ వెండి, బంగారం తిరిగి హుండీలోనే వేయనైనదని ఆలయ ఈ.ఓ. నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ, వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి.సంజీవరెడ్డి, ఐనవోలు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాష్, అధికారులు, అర్చకులు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవాసమితి సభ్యులు (మహబూబాబాద్ వారు), ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొంపల్లి సరస్వతి అనుమానస్పద మృతిపై విచారణ జరిపించాలి : పిడిఎస్‌యు

టైమ్స్ఆఫ్ వార్త - సూర్యాపేట



సూర్యాపేట జిల్లా పెనుపహాడు మండలం దోసపాడు బీసీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కొంపల్లి సరస్వతి విద్యార్థిని అనుమానస్పద మృతి అనేక అనుమానాలకు తావు తీస్తుంది తక్షణమే తన మృతి పై విచారణ జరిపించాలిని, కారకులు అయినా వారిపై చర్యలు తీసుకొవాలిని మీడియాతో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్‌లు మాట్లాడుతూ అన్నారు. విద్యార్థికి జ్వరం వచ్చిందని ఉదయం ఏడు గంటలకు సమాచారం ఇచ్చారంటూ తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జ్వరం వస్తే రెండు గంటల్లో చనిపోయింది అని చెప్పడం అంటే అనేక అనుమానాలకు తావుతీస్తుంది. ఆరోగ్యంగానే చనిపోయిందా లేదా అక్కడ ఉన్నటువంటి మరొక ఏదైనా కారణాలు ఉన్నాయో పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి. నిర్లక్ష్యంగా ఉన్న ప్రిన్సిపాల్ ని, జి ఏన్ ఎంని సస్పెండ్ చేసి,సరస్వతి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌ షియ్ ఇవ్వాలి,ఒక్కరి ఉద్యోగం ఇవ్వాలి. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఒక సంవత్సర కాలంలోనే సూర్యాపేట జిల్లాలో 8 మంది విద్యార్థులు సంక్షేమ, గురుకుల హాస్టల్ లో చనిపోయారు. జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేయకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి . గురుకుల పాఠశాలలో కళశాలలు మరణాలకి కేంద్రాలుగా తయారవుతున్నాయి. సూర్యాపేట జిల్లాలోని విద్యార్థుల వరస మరణాలపై అధికార యంత్రాంగం శ్రద్ధ చూపించి మరో సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు.

# రేపే లక్ష మాఫీ!

(మొదటి పేజీ తరువాయి)..

జరగనివ్వబోమని స్పష్టం చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టర్లు జిల్లా బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలని, వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దని బ్యాంకర్లకు సూచించాలన్నారు. గతంలో కొందరు బ్యాంకర్లు అలా చేసినందునే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇప్పుడూ అలాంటి చర్యలే తీసుకుంటామని హెచ్చరించారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. రుణమాఫీ జరిగే రైతులను రైతు వేదికల వద్దకు తీసుకురావాలని, అక్కడ ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు రైతులతో సంబరాలను నిర్వహించి, సంతోషాన్ని పంచుకోవాలని సూచించారు. రైతు రుణ మాఫీకి సంబంధించి సచివాలయంలో రెండు జిల్లాల (ఉమ్మడి జిల్లాల చొప్పున)కు ఒక ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచుతామని, కలెక్టర్లకు ఏవైనా సందేహాలు వస్తే వారితో సంప్రదించి నివృత్తి చేసుకోవాలని అన్నారు.

### అర్హులందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు..

అర్హులందరికీ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింక్ పెట్టొద్దన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించాలని నిర్దేశించారు. మంగళవారం జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో సచివాలయంలో ముఖ్యమంత్రి సమావేశాన్ని నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం.. రెండు సెషన్లుగా రాత్రి 7.20 గంటల వరకు దాదాపు 10 గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. ఉదయం పూట సమావేశంలో మొత్తం కలెక్టర్ల పనితీరు, వారికి దిశా నిర్దేశం చేయడంపైనే సీఎం దృష్టి పెట్టారు. సాయంత్రపు సమావేశంలో కూడా పలు పథకాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రజా పాలన, ధరణి సమస్యలు, ఖరీఫ్ సీజన్ వ్యవసాయం, ప్రజారోగ్యం-సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతిభద్రతలు, డ్రగ్స్ నియంత్రణపై చర్చ జరిగింది. తొలుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ల సదస్సును ప్రారంభించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం కలెక్టర్లను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే. మీలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చినవారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వాములైతేనే మీరు ప్రజలకు సరైన సేవలు అందించగలుగుతారు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పని చేయాలి. మాజీ ఐఏఎస్‌లు ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్యులు గుర్తు పెట్టుకునేలా పని చేయాలి. ఏసీ గదులకు పరిమితమైతే మీకు కూడా ఎలాంటి సంతృప్తీ ఉండదు. క్షేత్ర స్థాయికి వెళ్లి, ప్రజల ఆలోచనలు ఏమిటో తెలుసుకోండి. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. మీ ప్రతి చర్యా... ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు తెలిసేలా ఉండాలి. పారదర్శక, ప్రజాహిత పాలనను అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపైనే ఉంది" అని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

15లోగా 'ధరణి' సమస్యలకు పరిష్కారం

ధరణి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. కాగా, "ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఇందుకోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించింది. కొత్తగా 1,15,308 దరఖాస్తులు వచ్చాయి" అని అధికారులు వివరించారు. దీంతో.. ధరణిలో దరఖాస్తులను తిరస్కరిస్తే అందుకు కారణాన్ని కూడా తప్పకుండా నమోదు చేసేలా చూడాలని సీఎం అన్నారు. పెండింగ్ దరఖాస్తులను ఆగస్టు 15లోగా పరిష్కరించాలని ఆదేశించారు.

# విచారణ కమిషన్ ఛైర్మన్‌ను మార్చండి : సుప్రీం ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)..

ఛైర్మన్ ప్రెస్‌మీట్ పెట్టారని కెసిఆర్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. ప్రెస్‌మీ ట్‌పై సిజెఐ ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్‌లో, అభిప్రాయాలు వ్యక్తపర్చడం సరికాదని పేర్కొంది. విచారణ కమిషన్ ఛైర్మన్‌ను మార్చా లని ఆదేశించింది. కమిషన్ ఛైర్మన్‌ను మార్చేందుకు, తెలంగాణ సర్కార్ అంగీకరించింది. మధ్యాహ్నం మరో పేరును వెల్లడిస్తామని, తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదులు అభిషేక్ మనుసింఘ్వీ, సిద్ధార్థ్ లూథ్రా వెల్లడించారు. ఈలోపే జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి, కమిషన్ ఛైర్మన్‌గా తప్పుకుంటూ లేఖ రాశారు. కొత్త ఛైర్మన్‌ను నియమించి విచారణ కొనసాగించుకోవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. సోమ వారం లోపు నూతన ఛైర్మన్‌ను నియమిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. తర్వాత కెసిఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ముగిస్తున్నట్లు సిజెఐ ప్రకటించారు.

### కమిషన్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో కెసిఆర్ పిటిషన్

విద్యుత్ కమిషన్ నియామకం,ఆ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి ముందుగానే అభిప్రాయాలు చెప్పడం వంటి వాటిపై కెసిఆర్ మొదటి నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారం.. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం తదితర అంశాలపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ వేయగా కెసిఆర్‌కు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో కెసిఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. తనను విచారణకు పిలవకూడదంటూ గులా బీ బాస్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ ఛైర్మన్ చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ముందే నిర్ణయానికి వచ్చినట్లుగా ప్రెస్ మీట్లు పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టుకు వెళ్లే ముందు హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ అనుకూల ఫలితం రాకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

### కమిషన్ ఏర్పాటే చట్ట విరుద్ధమంటున్న కెసిఆర్

కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952, విద్యుత్తు చట్టం - 2003కి అది విరుద్ధమని, దాన్ని రద్దు చేయాలని కెసిఆర్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్తు కొనుగోళ్లపై వివాదం ఉంటే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండళ్లు తేల్చాలే తప్ప, దానిపై విచారించే అధికారం కమిషన్‌కు లేదని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ప్రస్తుత విద్యుత్ కమిషన్ ఛైర్మన్ ప్రెస్ మీట్ పెట్టడం పైనే అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం: ప్రశాంత్‌రెడ్డి

విద్యుత్ విచారణ కమిషన్‌పై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ధర్మాసనం వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టని వ్యాఖ్యానించారు. విచారణ పేరిట కెసిఆర్‌ను బదనాం చేయాలన్న కుట్ర జరుగుతుందని పునరుద్ఘాటించారు. సిజెఐ వ్యాఖ్యలు తమ వాదనకు బలం చేకూరుస్తున్నాయన్నారు. మంచి పనులు చేసినా బురదజల్లాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని దుయ్యబట్టారు. సిఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి దుర్బుద్ధి రాజకీయాలు మానాలని కోరారు.

### ప్రెస్ మీట్ పెడితే తప్పేంటి?: జస్టిస్ నర్సింహారెడ్డి

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఓ మీడియా ఛానల్ తో జస్టిస్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు సుప్రీంకోర్టు ప్రాథమిక వాదోపవాదాలు మాత్రమే విన్నదని, ఈ ఇష్యూపై ఇంకాస్త లోతుగా విచారించి ఉంటే నేను నా అభిప్రాయం చెప్పానో లేదో తెలిసేదని, దీనిపై లోతైన విచారణ వద్దని కోర్టు కూడా భావించిందని చెప్పుకొచ్చారు. అలాగే కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ ప్రెస్ మీట్లు పెడుతుంది. కమిషన్ అంటేనే ఓపెన్ ఎంక్వైరీ అని అర్థం. కమిషన్ ప్రెస్ మీట్ పెడితే తప్పేంటి. తాను ప్రెస్ మీట్‌లో ఎటువంటి ఫ్యాక్ట్ ముందుగా చెప్పలేదన్నారు. అలాగే ఒక జస్టిస్ హోదాలో ఉన్న తనకు ఎలాంటి పక్షపాతం లేదని, అలా పక్షపాతంగా వ్యవహరిస్తే న్యాయ వ్యవస్థపై నమ్మకం పోతుందని చెప్పుకొచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066